నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
శనివారం | సెప్టెంబర్ 23, 2023 | www.navatelangana.com

## 'వీర శైవ లింగాయత్ జంగమ మహేశ్వరుల వివాహ పరిచయ వేదిక

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

వీర శైవ లింగాయత్ జంగమ మహేశ్వరుల వివాహ పరిచయ వేదికను ఈ నెల 24వ తేదీ ఆదివారం రోజున మలక్ పేట్, మూసారాంబాగ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారి కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు విశ్వ లింగాయత్ ట్రస్ట్ అధ్యక్షులు పసారం శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరిచయ వేదికను గత 18 ఏళ్ళుగా తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.వీర శైవ లింగాయత్ జంగమ కమ్యూనిటీ డాక్టర్లు, ఇంజనీర్స్, పీజీ చదువుకుని ఉద్యోగం చేస్తున్న విదేశీ సంబంధాలను అన్వేషించే వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ పరిచయ వేదికకు వివాహం కావలసిన వధూవరులు, వారి తల్లిదండ్రులతో పాల్గొనాలని సూచించారు.పూర్తి వివరాలకు వెబ్ సైట్: www.vishwalingayatmarriage.com, ఫోన్ నెం: 924635 9842లను సంప్రదించాలని ఆయన కోరారు.



## సీతారామాలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా విజయ్ సాయి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

చాదర్‌ఘట్ వద్ద సీతా రామాలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా విజయ్ సాయి నియ మితుల య్యారు. శుక్రవారం అబిడ్స్‌లో ఆయన మా ట్లా డుతూ సీతారామాలయ అభివృ ద్ధికి కృషి చేస్తానని తెలిపారు. భక్తు లకు అన్ని విధాల సౌకర్యాలు కల్పి స్తామన్నారు. తన నియామకానికి సహకరించిన ట్రస్టు పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ మహిళల పట్ల వివక్ష సరికాదు

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ



నవతెలంగాణ - ముషీరాబాద్

బీసీ మహిళల పట్ల కేంద్ర ప్రభుత్వానికి దేశంలో అన్ని రాజకీయ పార్టీలకు ఇంత వివక్ష అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ ప్రశ్నించారు. మహిళా బిల్లు అంశంపై శుక్రవారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎర్ర సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ 25వ తేదీన బషీర్‌బాగ్‌హాల్‌లో అన్ని బీసీ కులాలతో సమావేశమై ఉద్యమ నిర్ణయాన్ని ప్రకటించబోతున్నామని తెలిపారు.ఏ జనగణన ఉందని రెండు శాతం ఉన్న అగ్రకుల మహిళలకు 29 శాతం ప్రాతినిధ్యం వచ్చే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏ అగ్రకుల జనగణన ఉందని ఐదు శాతం ఉన్నవారికి 10 శాతం ఈబీసీ రిజర్వే షన్ నిర్ణయం తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. ఒకవైపు చట్టసభల్లో 18శాతానికి పరిమితమవుతూ కేంద్ర ఉద్యోగాలలో 27శాతం రిజర్వేషన్లకు చట్టం ఉన్న కేవలం నాలుగు శాతం మాత్రమే అవకాశం ఇస్తూ బీసీలను బానిసలుగా బీసీ మహిళలను దాసులుగా మార్చే కేంద్ర దేశ రాజకీయ నిర్ణయాలను వ్యతిరేకంగా ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు. ఈ సమావేశంలో నాగుల శ్రీనివాస్ యాదవ్, పి సుధాకర్ ముదిరాజ్ ,స్వామి గౌడ్, శ్రీహరి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావాలి

● విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

నవతెలంగాణ-బేగంపేట్

రామన్నపేట మండలం, ఇస్కిల్ల గ్రామంలో సుమధుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన శ్రీ గుండా సత్తయ్య మెమోరియల్ ప్రభుత్వ పాఠశాల భవనాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, పైల్ల శేఖర్‌రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ గుండా మధుసూదన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు పైసలు సంపాదిస్తే సొంత ఊరును, అయినవారిని మర్చిపోతున్న నేటి రోజుల్లో తాము పుట్టి పెరిగిన సొంత ఊరు కోసం సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, రెండు కోట్ల వ్యయంతో ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మించిన సుమధుర ఫౌండేషన్ సేవలు అభినందనీయమని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం ఇస్కిళ గ్రామంలో సుమధుర ఫౌండేషన్ ట్రస్టీ గుండా మధుసూదన్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో రెండు కోట్ల వ్యయంతో నిర్మించిన ఆత్యాధునిక ప్రాథమిక పాఠశాల



భవనాన్ని మంత్రి జగదీశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, "జీవితంలో ఎంత ఎత్తు ఎదిగినా.. పుట్టిన ఊరు. కన్నతల్లిని మరచిపోకూడదనే పెద్దల మాటలను మధుసూదన్ కుటుంబసభ్యులు నిజం చేశారన్నారు. సొంత గ్రామ అభివృద్ధి లక్ష్యంగా భావించి సేవా కార్యక్రమాలు చేస్తున్న సుమధుర ఫౌండేషన్ సభ్యులు అందరికీ ఆదర్శం అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో నెంబరన్ నిలిచిందన్నారు. సుమధుర ఫౌండేషన్ చైర్మన్ గుండా మధుసూదన్ తాను పుట్టి పెరిగిన ఊరికి ఏదైనా చేయాలని ధృడసంకల్పంతోనే "సుమధుర ఫౌండేషన్‌ను స్థాపించినట్లు ఆయన అన్నారు. గత దశాబ్ద కాలంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడు తూనే.. సొంత గ్రామంలో మొదటగా గుడి నిర్మాణం చేశామని, ఆ తర్వాత గుడితో పాటు తమ గ్రామంలోని పిల్లలను భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఉద్దేశ్యంతోనే ప్రభుత్వ పాఠశాల పునర్నిర్మాణం చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయికి ధీటుగా తీర్చిదిద్దామన్నారు. దాదాపు రెండు కోట్ల పైచిలుకు డబ్బులతో సకల హంగులతో డిజిటల్ తరగతులు సహ పిల్లలకు మోడ్రన్ బెంచీలు, ఫర్నిచర్ సహ డిజిటల్ తరగతులు వంటి సకల హంగులను ఏర్పాటు చేశామన్నారు. అయితే, తన ఆలోచనలు మౌలిక సదుపాయ కల్పన కోసం 50శాతం పనులను మాత్రమే పూర్తి చేశానని.. మిగత పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, భువనగిరి ఎమ్మెల్యే పైళ్లశేఖర్‌రెడ్డి, సహా పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు అందరికీ సుమధుర ఫౌండేషన్ ఛైర్మెన్ గుండా మధుసూదన్ ధన్యవాదాలు తెలిపారు.

## బీఆర్ఎస్‌లోకి బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

హైదరాబాద్ నడిబొడ్డున రాష్ట్ర బీజేపీకి భారీ షాక్ తగిలింది. ప్రస్తుత బీజేపీ బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి, బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా ఇన్‌ఛార్జి, బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు బి.వెంకట్‌రెడ్డి మంత్రి కేటీఆర్ సమక్షంలో, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో వీరి చేరిక, బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనకు మరింత బలాన్ని చేకూరుస్తుందని ఆయన అన్నారు. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రజాసేవ పట్టుదల అంబర్‌పేట అభివృద్ధికి వారు చేస్తున్న కృషి నచ్చి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నట్లు కార్పొరేటం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లెటజ్ సర్వ్ ఫౌండేషన్ 4వ వార్షికోత్సవం

● ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమూద్ అలీ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

'విద్య, సాధికారత, సంక్షేమం' అనే నినాదంతో వెనుకబడిన యువతకు మద్దతు ఇవ్వడానికి, ప్రోత్సహించడానికి అందరూ చేతులు కలపా లని లెటజ్ సర్వ్ ఫౌండేషన్ (ఎల్.యూ.ఎస్.ఎఫ్) వ్యవస్థాపకులు, న్యాయవాది మహమూద్ అలీ సూచించారు.గత 4 సంవత్సరాల నుంచి నిరంతరంగా యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ మేరకు శుక్రవారం విద్యార్థులకు స్కిల్డ్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు భూకబ్జాలు, లిక్కర్ రాజ్, ఖరీదైన ప్రైవేట్ వైద్యం, లిటిగెంట్ మైండ్ సెట్, నైపుణ్య శిక్షణ లేని విద్య, అవినీతి, కమిషన్, రాజ్య మేలుతుందన్నారు.యువత దేశ అభివృద్ధికి కీలకమన్నారు. వారి అభ్యున్నతికి, మార్పు తెచ్చేందుకు ప్రతీ




ఒక్కరూ కలసి రావాలని పిలుపునిచ్చారు.ఆసక్తి కలిగిన వారు అభివృద్ధి వైపు ప్రజల ఆలోచన మార్చవచ్చునన్నారు. వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం నిరుద్యోగ యువత ముఖాల్లో చిరు నవ్వులు వెల్లి విరిశాయని అన్నారు.ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రభుత్వ స్కిల్డ్ సర్టిఫికెట్లు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అనమ్‌అలీ, ప్రముఖులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన అనిత



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదం పొందడంతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శుక్రవారం రెడ్‌హిల్స్ డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎ.అనిత, బి.దుర్గేశ్ నందిని, జి.హేమాశ్రీ తదితరులు కలిశారు. అనంతరం ఆమె నివాసంలో అభినందనలు తెలిపారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-అంబర్‌పేట

నల్లకుంట డివిజన్‌లోని రైల్వే ట్రాక్ పక్కనగల కుట్టి లైన్‌లో రూ.75 లక్షల వ్యయంతో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు పనులకు శుక్రవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, నల్లకుంట కార్పొరేటర్ అమృతతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లా డుతూ, దశలవారీగా జరుగుతున్న అభివృద్ధి పనులతో అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, బస్తీలు కొత్త రూపును సంతరించు కుంటున్నాయని, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాద యాత్రలు నిర్వహించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నామని తెలియ జేశారు.అనంతరం ఎమ్మెల్యే ,



అక్కడ ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సంద ర్శించి, గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.



గణేష్‌ని ఉత్సవాల్లో భాగంగా గోవింద్‌నగర్ లో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ వెంకటేష్, సీనియర్ నాయకులు మణికంఠ, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో బి.నర్సింగ్ యాదవ్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-అంబర్‌పేట

## మద్యం మత్తులో బీభత్సం

2 రోజులు యువకులకు జైలుశిక్ష



నవతెలంగాణ-కంటోన్మెంట్

బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి బీభత్సం సృష్టిస్తున్న నలుగురు వ్యక్తులకు సికింద్రాబాద్ 15వ మెట్రోపాలిటీకోర్టు మెజిస్ట్రేట్ ఆర్‌వి రమణ రెండు రోజులు శిక్ష విధించింది. మారేడ పల్లిసీఐ తిమ్మప్పతెలిపిన వివరాల ప్రకారం దిలీప్‌రాజ్(22),గీత్‌చరణ్(21),బి.రాజేష్ (24)లు, విశాల్(23)గల యువకులు మారేడ పల్లి చెన్నై లో గ్రౌండ్‌లోమద్యం సేవించిరోడ్డుపై వచ్చి గందరగోళం చేస్తున్న సమయంలో సమా చా రం మేరకు పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలిచ్చామని, శుక్రవారం ఆర్‌వి రమణ 2రోజుల కారాగాం'శిక్ష విధించారని వివరించారు.



ముషీరాబాద్ నియోజకవర్గంలోని దయార్ మార్కెట్ జెమినీ కాలనీలో వినాయక మండపంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నగేష్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.
నవతెలంగాణ - ముషీరాబాద్

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్ కే పద్మావతి దుర్గా ప్రసాద్‌రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

ఇటీవల పార్లమెంట్లో మహిళా బిల్లు అమలు కావడంలో బీఆర్ఎస్ పార్టీ కిలకంగా వ్యవహరించిందని మహిళా బిల్లుకు కృషి చేసినందుకు మంత్రి కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజులలో మహిళా కోటలో తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# డివిజన్‌లో పలు సీసీరోడ్లుకు శంకుస్థాపన



నవతెలంగాణ-బేగంపేట

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరితో కలిసి బేగంపేటలోని రూ.2 కోట్ల 85 లక్షలలతో పలు సీసీరోడ్లుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంపేటలోని ఎన్నో ఏండ్లుగా పలు సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నామని, బేగంపేట వల్లపు ప్రాంతంలో ఉండడం వల్ల ఇక్కడ డ్రయినేజ్ సమస్య ఉందని, దీన్ని కూడా అతి త్వరలోనే పూర్తిస్థాయిలో పరిష్కరించే చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. ఇప్పటికే దాదాపు 50 శాతం వరద నివారణ చర్యలు చేపట్టామని ఇందులో భాగంగానే గతంలో కంటే ఇప్పుడు వర్షాలు వస్తే కొంచెం మెరుగుపడిందన్నారు.

## బీసీ విద్యార్థి సంఘం ముషీరాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షునిగా రాహుల్ గౌడ్

నవతెలంగాణ-ముషీరాబాద్



బీసీ విద్యార్థి సంఘం ముషీరాబాద్ నియోజకవర్గ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా రాహుల్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్‌లు రాహు ల్‌గౌడ్‌కు ముషీరాబాద్ నియోజకవర్గం బీసీ విద్యార్థి సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మహిళా బిల్లులో బీసీలకు అన్యాయం జరిగిందని, బిసి మహిళలకు సబ్ కోట కల్పించే వరకు ప్రతి ఒక్క బీసీ పోరాడుతూనే ఉండాలని పిలుపునిచ్చారు. బీసీల జనాభా దామాశిక ప్రకారం అన్ని వర్గాల్లో న్యాయం జరిగే వరకూ బీసీ ఉద్య మాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు బీసీ విద్యార్థిఉద్యమాల్లో క్రియాశీలికంగా పనిచేస్తానని, విద్యార్థుల హక్కులకై పోరాడుతాననితెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ కనకాల, లింగం తదితరులున్నారు.



మోతి మార్కెట్ ఏర్పాటుచేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు మమతా సంతోష్ గుప్తా. ఈ కార్యక్రమంలో నాగరాజు గుప్తా, నాయకులు పాల్గొన్నారు.
నవతెలంగాణ -సుల్తాన్ బజార్



బేగంబజార్‌లో ఏర్పాటుచేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన గోషామహల్ నియోజకవర్గం ఉద్యమకారుడు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్.వి మహేందర్ కుమార్, నరేందర్ యాదవ్, ప్రకాష్, రవీందర్‌రెడ్డి శంకర్ పాల్గొన్నారు.
నవతెలంగాణ-సుల్తాన్ బజార్

# పలు చోట్ల గణనాథునికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ డివిజన్ బోయబస్తీ చేపల మార్కెట్ గంగపుత్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మండపంలో కొలువుదీరిన గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువ నాయకులు ముఠా జసింహ, గంగపుత్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ గుండు సందీప్, గంట శివకుమార్, మామిడి శ్రీకాంత్, గంట సత్యనారాయణ ,



గంట వంశీ, బోస్ బోస్ ఆకాంక్ష, గాండ్ల లడ్డు, జింగం సతీష్,ఫ్రెండ్స్‌కాలనీరామస్వామి, యాదగిరి పాల్గొన్నారు.

### గణనాథునికి ఘనమైన పూజలు

రాంనగర్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు యువ నాయకులు ముఠా జయసింహ, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లను నిర్మించడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలం : బీజేపీ నేత గౌతమ్‌రావు

నవతెలంగాణ-అంబర్‌పేట



ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో పరిపా లన అస్తవ్యస్తంగా ఉందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎన్. గౌతమ్ రావు అన్నారు. అంబర్‌పేట నియోజక వర్గంలో నిర్మాణంలో ఉన్న వంతెనను మహారాణా ప్రతాప్ ఫంక్షన్‌హల్ వద్ద గౌతమ్‌రావు నేతృత్వంలో పరిశీలించారు. ఈ సందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ గత 9 సంవత్సరాల కాలంలో బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ కాలంలో తూతూమంత్రంగా అభివృద్ధి సాగిందని, రాష్ట్రంలో ప్రధానంగా ఉన్న ప్రాంతాలలో కూడా రోడ్లను నిర్మించే స్థాయిలో కేసీఆర్ ప్రభుత్వం లేదని అయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అమృత, కన్నె ఉమా రమేష్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి దంపతును బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా దంపతులిద్దరిని సీనియర్ నాయకులు పులిజాల గెల్వయ్య, డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట



దేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ - ముషీరాబాద్

## మ్యాన్‌హోల్స్‌పై దృష్టి సారించండి

కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రమాదకరమైన మ్యానువల్ పై అధికారులు దృష్టి సారించి వీలైనంత తొందరగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ అధికారులకు సూచించారు. శుక్రవారం కాచిగూడ డివిజన్‌పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఇటీవల కురిసిన వర్షాలకి దెబ్బతిన్న మ్యాన్ వాల్స్ డ్రైనేజీ సమస్యలపై మంచినీటి సమస్యపై అధికారులు అప్పుడప్పుడు దృష్టి సారించాలని కోరారు. సీనియర్ నాయకులు కన్నె రమేష్ యాదవ్, కృష్ణ కుమార్, క్షీరా సాగర్, సుభాష్ పటేల్, భీమ్ రాజ్, ప్రతిభ, రవి యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నాపై కావాలనే దుష్ప్రచారం

-నేను పార్టీని విడడం లేదు



నవతెలంగాణ-అంబర్‌పేట

నాపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని నేను పార్టీ వేయడం లేదని బీజేపీ సీనియర్ నాయకుడు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కవిటి వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నేనే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానని అలాంటిది నేను పార్టీని ఎందుకు విడతనని కావాలని నాపై విష ప్రచారం చేస్తున్నారని రాబోయే ఎన్నికల్లో మరోసారి బీజేపి జెండా ఎగరవేస్తానని అన్నారు.



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈస్ట్‌మారేడిపల్లిలోని శ్రీచైతన్య టెక్నో హైస్కూల్లో మట్టి వినాయకుడికి విగ్రహా నికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఆత్మీయతను బలపరిచేవే ఆత్మీయ సమ్మేళనాలు

తోట వెంకట్రావ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఏపీ స్పెషల్ పోలీస్,తెలంగాణ స్పెషల్ పోలీస్ విభాగాలు పలు హెూదాల్లో పనిచేసి రిటైర్డ్ పోలీసు అధికారుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 1 లో వేడుకగా జరిగింది. 1971 నుంచి 1991 బ్యాచ్ వరకు ఐజీలుగా డిఐజీలుగా కమాండెంట్లుగా పనిచేసి పదవి విరమణ పొందిన 200 మందికి పైగా అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొ న్నారని రిటైర్డ్ డిఐజీ తోట వెంకట్రావ్ తెలిపారు. ఈ ఆత్మీ య సమ్మేళనం సందర్భంగా రిటైర్డ్ అధికారులతో పాటు వారి కుటుంబ సభ్యులు ఫోటోలు దిగుతూ ఆట, పాటల తో సందడి చేశారు. ఇక నుంచి



ప్రతియేటా రిటైర్డ్ ఉద్యోగులు అంతా ఏదో ఒకచోట కలవాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఐజీ లుగోపీ నాథ్, జేజీ మురళి,ఎస్ సుధాకర్, తోట వెంకట్రావ్,కృష్ణ మూర్తి రావు, మోకం సింగ్ ,నాగుర్ రెడ్డి అరుణ్ కుమార్ లతో పాటు పలువురు కమాండెంట్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | సెప్టెంబర్ 23, 2023 | www.navatelangana.com

## గణనాథులకు బీఆర్ఎస్ నేతలు పూజలు



నవతెలంగాణ అంబర్‌పేట

అంబర్‌పేట డివిజన్‌లోని ప్రేమనగర్ న్యూ పటేల్ నగర్‌లో గణనాథులను అంబర్‌పేట కార్పొ రేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్, అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన నాయకులు కాలేరు మణికాంత్‌లు దర్శి ంచుకు న్నారు. ఈ కార్యక్ర మంలో వినాయక మండపాల నిర్వా హకులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, లింగరావు, జాకీబాబు,మహేష్ ముదిరాజ్, రంగుఉదయ్ గౌడ్, సద్దాం, సంతోష్ చా రి, శేఖర్,పాశం సత్యనారాయణ,గణేష్,శంకర్, శివ,నాగరాజు, విక్రమ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా మాసంపల్లి అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ విద్యార్థి జన సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి అరుణ్‌కుమార్ జన్మదిన వేడుకలు యువజన సంఘాలు విద్యార్థి సంఘాల పార్టీ కార్యకర్తల ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి అధ్య క్షులు ప్రొఫెసర్ కోదండరాంని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

## డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

అభివృద్ధిలో సనత్‌నగర్ నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దామని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరి శ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం ఆయన అమీ ం పేట డివిజన్‌లో పర్యటించి రూ.1.21 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. శుక్రవారం ముందుగా కుమ్మ రి బస్తీలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రో డ్డు నిర్మాణ పనులు, ఆమోఘ హెూటల్ వద్ద రూ.6 లక్ష ల వ్యయంతో చేపట్టనున్న వాటర్ పైప్ లైన్ పనులను, గాయత్రి నగర్‌లో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ లైన్ పనులను, ఎస్ఆర్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద రూ.33 లక్షల వ్యయంతో వాటర్ లైన్ పనులను, బీ టైప్ క్వార్టర్స్ వద్ద రూ.23 లక్షలతో వాటర్ లైన్ పనులను ప్రారంభించారు. అలాగే బీ టైప్ క్వార్టర్స్ వద్ద రూ.34 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను, శివబాగ్ లో 5.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీవ రేజ్ లైన్ పనులను ప్రారంభించారు. ఆయా ప్రాంతాలలో స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, పరిష్కా రానికి అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కుమ్మరి బస్తీలో క్రిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొల గించాలని స్థానిక మహిళలు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వేలాడుతున్న తీగలను తొలగించాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. తాను నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేస్తున్నట్లు డివిజన్ పలు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సరళ, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డీసీ జగన్, ఈఈ ఇందిర, వాటర్ వర్క్స్ హరి శంకర్, మోహన్, ఎలెక్ట్రికల్ సుధాకర్, స్ట్రీట్ లైట్ కిరణ్మయి, భార్గవ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, సంతోష్, నరసింహ, సురేందర్ సింగ్, ప్రవీణ్ రెడ్డి, లలితా చౌహాన్, లక్ష్మి, హరిసింగ్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు

# జీహెచ్‌ఎంసీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు




నవతెలంగాణ-సిటీబ్యూరో

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేత నం రూ. 26,000లు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి, జీహెచ్‌ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత,గ్రాట్యుటీ, రిట ైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు తదితర డిమాండ్లను పరిష్క రించాలని సీఐటీయూ-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర నిరవధిక సమ్మె గత 12 రోజులుగా ఉధతంగా కొనసా గుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం శేరిలింగంపల్లి, ఎంఆర్ఓ కా ర్యాలయం వద్ద అంగన్‌వాడీ ఉద్యోగులు నిర్వహిస్తున్న దీక్షా శిబి రాన్ని జీహెచ్ఎంసీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ నేతలు ఏసు రత్నం, జె.వెంకటేష్, రెబ్బా రామారావు, శంకర్, రాజేశం, అంజాద్, ఆర్. వాణి, చందూ యాదవ్ తదితరులు సందర్శించి సంపూర్ణ మ ద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జె. వెంకటేష్ మాట్లాడుతూ 12 రోజులుగా న్యాయమైన డిమాండ్ల కోసం అంగన్‌వాడీ ఉద్యో గులు చట్టబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమ్మె చేపడుతుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తోం దన్నారు. సమస్యల పరిష్కారానికి ఐసీడీఎస్ అధికారులు, సంబంధిత మంత్రులు చొరవ చూపకుండా నిర్ల క్ష్యం గా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు కేవలం ఐసిడిఎస్ వ్యవస్థను కాపాడటమే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలంగాణ సమాజానికి అందించ డంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అయినా రాష్ట్ర ప్రభు త్వం అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. సమ్మె కొనసాగినంత కాలం అంగన్‌వాడీ ఉద్యోగులకు అండగా నిలబడ తామని ఈ సందర్భంగా తెలిపారు.

## విద్యకు ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత

- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్




నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అనేక ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు నెల కొల్పుతున్నట్లు వాటికి భరోసాను రాష్ట్ర ప్రభుత్వ కల్పి స్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టెక్వరెక్స్ సంస్థను నెలకొల్పిన శివ కుమార్ యాదవ్, ఆయన తల్లిదండ్రులు జంగమ్మ యాద య్యలతో లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కాలంలో యువత ఉన్నత విద్య అభ్యసించి విదేశాల్లో స్థిరపడటానికి ప్రయత్నిస్తున్నారని, కానీ అందుకు భిన్నంగా ఆలోచించి తన ఉన్నత విద్యాభ్యాసం ఇక్కడే జరిగిందన్నారు. తన చదువు నలుగురికి ఉపయోగపడాలని కనీసం 10 మందికి ఉపాధి లభించాలని ఉద్దేశంతో హైదరాబాదులో నెలకొల్పు తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యతిస్తూ అనేక విద్యాల యాలు యూనివర్సిటీలు కాలేజీలు నెలకొల్పుతో ఐటీలో దేశంలోనే మేటి పేరు సాధించిందని శివ నెలకొల్పిన కంపెనీ కూడా దేశంలోని ప్రముఖ కంపెనీలో ఒకటిగా నిలవాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,శివకుమార్ స్నేహి తులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోండి




- ప్రభుత్వానికి బాధితుల విజ్ఞప్తి

నవతెలంగాణ-బంజారాహిల్స్

సొంత పార్టీ వాళ్లమని చెప్పి భూ కబ్జాలకూ పాల్ప డుతూ అధికార బలంతో పేద, మధ్యతరగతి ప్రజలకు చెందిన భూములను కబ్జా చేస్తున్న కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ మండలం కొర్రెముల బాధితులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమా జిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు ప్రభాకర్ రెడ్డి, శివరెడ్డి,రాజేష్లు మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, కొర్రెముల గ్రామానికి చెందిన 796 సర్వే నెంబర్ లో గల తాము నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేశామని, తమ భూములకు ఆనుకొని ఉన్న భూములను ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి కొనుగోలుచేశా రన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం అంటూ తమ భూములను సైతం కలుపుకొని ప్రహరీ నిర్మించారని, ఇద ేమిటని ప్రశ్నించిన తమపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో శ్రమించి కొనుగోలు చేసిన తమ భూములను తిరిగి ఇవ్వాలని సదరు ఎమ్మెల్సీని బ్రతిమిలాడినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తమను వేధిం పులకు గురిచేస్తున్న సదరు ప్రజాప్రతినిధిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. సొంత పార్టీ వారేననీ తెలిసి కూడా భూ కబ్జాలకు పాల్పడుతూ ఏకంగా ఎంఆర్ఓ, ఆర్‌డిఓ, డిప్యూటీ కలెక్టర్, కలెక్టర్ ఎవరికైనా చెప్పుకో ఏదైనా చేసుకో అంటూ బెదిరింపులకు పాల్పడడం సమంజసం కాదని తెలిపారు.

## ఆ ఒక్కటి అడక్కు.. అంతా మా ఇష్టం

- పెట్టుబడి పెట్టం..ఆదాయం తీసుకుంటాం
- ఇది నిర్వాహకుల సమాధానం



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్‌లో వినాయక చవితి పండగను భారీ వినాయకుని ఆవిష్కరించి ప్రతి ఏటా ఘనంగా నిర్వహి స్తారు. ఈ మహా గణపతి ద్వారా ప్రపంచ దేశాలకు సుపరి చితమైంది. తెలుగు ప్రజలు తోపాటు దేశంలో ఉన్న విదేశీ నివాసితులు లక్షల రూపాయలు విరాళాలా రూపంలో వినాయకుడికి భక్తులు అందిస్తుంటారు. భక్తులు పసి పి ల్లల నుండి పండు ముసలి వరకు భక్తిశ్రద్ధలతో కొలు చు కునే ఆది దేవుడిగా భావించే వినాయకుడినీ దర్శించుకునే భక్తుల కానుకలను సొమ్ము చేసుకుని భక్తులకు కనీస సౌకర్యాలు లేకుండా దర్శనాల వద్ద ఇక్కట్లు పడుతున్న పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్ర భుత్వం శాఖాపరమైన అన్ని కార్యకలాపాలకు కట్టుదిట్ట మైన భద్రత కల్పిస్తున్నామని, మరో వైపు నిర్వాహకులు నిత్య అన్నదానం ప్రసాదాలు దర్శనాల్లో ఎటువంటి లోటు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్తున్నారు. కానీ భక్తులు ఎందుకు ఇక్కట్లు పడుతున్నరో చెప్పాలని పలు వురు ప్రశ్నిస్తున్నారు. అసలు హుండీ లెక్కింపులు ఎలా జరుగుతాయి.ఎంత మేరకు ఆదాయం వస్తుంది.అంచనా వేసేవారు ఎవరు? ఈ ప్రశ్నలకు జవాబులు ఇచ్చే వారు ఎవరు? ప్రజలు ఇచ్చే ఈ విరాళాలకు లెక్కలు ఎక్కడ రసీ దులు ఉన్నాయా కనీసం ప్రభుత్వానికి దీనికి సంబం ధిం చిన సమాచారం ఉందా? అని పలువురు అనుమానాలకు తావిస్తున్నాయి. ఆన్‌లైన్‌లోన్ లో వచ్చే విరాలాలకు లెక్క లు తెలియదు. నిమజ్జనం తర్వాత హుండీలు కనిపించ కుండా పోతాయి.ప్రభుత్వం మేలుకొని ప్రజా సొమ్మును ప్రజల అభివృద్ధి కోసం ఖర్చు చేసి వారి స్థితిగతులను మార్చాలి గాని ప్రజా సొమ్మును ఒకరి జేబులోకి వెళ్లే విధంగా చేయకూడదని నలుగురు సామాజికవేత్తలు రాజకీయవేత్తలు వారి అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## ప్రభుత్వం క్షయ (టీబీ) నివారణ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- గత 25 ఏండ్లుగా పనిచేస్తున్నాం
- టీబీ కంట్రోల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి




నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ప్రభుత్వ దవఖానాల్లో క్షయ (టీబీ) నివారణ కార్యక్ర మంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చే యాలని టిబీ కంట్రోల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసి యే షన్ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కోఠి లోని డీఎంహెచ్ఎస్ ప్రాంగణంలో ఉన్న టీబీ జేడీ కార్యాలయం లో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిరసన ధ ర్నాలో అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసు పత్రిలో క్షయ నివారణ (ఎన్‌టీఈపి) విభాగం లో పనిచే స్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. గత 25 ఏండ్లుగా టీబీ నివారణ కోసం పనిచేస్తున్నామన్నారు. క్షయ నివారణ లోని అన్ని క్యాడర్ లలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వైద్యశాఖ అధికారులను రాజకీయ నాయకులను కలిసి వినతి పత్రాలను అందించామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమను పర్మినెంట్ చేయాలని డిమా ండ్ చేశారు. వీరికి మద్దతుగా ఐఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎన్‌హెచ్‌అధ్యక్షుడు శ్రావణ్ కు మార్‌లుతెలిపారు. అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ఉద్యో గస్తులు తరలివచ్చారు.ఈ నిరసనలో టీబీ కంట్రోల్ కాం ట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్ జగత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ శ్రీనివాస్ రెడ్డి, కోశా ధికారి యం.మోహన్ దాస్, అడ్వైజర్ వి.సతీష్ కుమార్, వెంకటేష్ గౌడ్, రజిత లక్ష్మారెడ్డి, జ్యోతి, గద్వాల్ కిరణ్. గౌస్, నాగిరెడ్డి, ఎల్‌టినరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

వినాయకనవరాత్రులను పురస్కరించుకుని ఖైరతాబాద్ నియో జకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్‌లోని ఇందిరానగర్, ఖైర తాబాద్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ సీఐ బి, రెసిడెన్షియల్ క్వార్టర్సు లో ఏర్పాటు చేసిన బ్రైట్ అసోసియేషన్ వినాయక మండపలలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు పొందిన ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ టీపీసీసీ ప్ర ధాన కార్యదర్శి పి.విజయ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ యాదవ, అభి, నటరాజ్ యాదవ్, బ్రైట్ అసోసియేషన్ చైర్మెన్ అనిల్ కుమార్,అధ్యక్షులు జ్ఞానేశ్వర్‌యాదవ్‌లు అన్నదానంలో భాగస్వాములయ్యారు.

## 26న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-ఓయూ

పూర్వ విద్యార్థుల సమ్మేళనం 26వ తేదీన ఆంధ్ర మహిళాసభ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ నిర్వ హించనున్నట్లు ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కళాశాల కార్యదర్శి డాక్టర్ వాణి ఒక ప్రకట నలో చెప్పారు. ఆంధ్ర మహిళా సభ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్‌లో చదివిన బిఈడి, బిఈడి స్పెషల్, ఎంఈడి ,పీజీ డిప్లమో తదితర కోర్సులు పూర్తి చేసుకుని ఇప్పటిదాకా దాదాపు 10,000 మంది విద్యార్థులు పట్టాలని తీసుకుని వివిధ రంగాల్లో స్థిరపడ్డారని తెలియచేశారు. వీరందరూ ఈ సమ్మేళ నంలో పాల్గొ నాలని సూచించారు. కాలేజీ ఆవరణలో డాక్టర్.జనపాటి వర లక్ష్మి సమావేశ మందిరంలోఈ సమ్మేళనం జరుగుతుందన్నారు. వివరాలకు 9440670046, 9000596158 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న సారంగపని



నవతెలంగాణ-ఓయూ

మధురనగర్ కాలనీలో గణేశయూత్ అసోసియేషన్ గణేష్ ఆధ్వర్యంలో నెలకొ ల్పిన విఘ్నేశ్వరునికి బీజేపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్ర మం లో భారతీయ జనతా పార్టీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, డాక్టర్ సంజీవరెడ్డి, ప్రకాష్ గౌడ్, అనిత, అనుష,సరోజా, జమ్మికుంట వేణు, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## హేమకు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, పద్మారావు



నవతెలంగాణ-ఓయూ

కార్పొరేటర్ కుమారి సామల హేమ జన్మది నోత్స వాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు దళిత సంఘర్షణ సమితి (డీఎస్-ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరుడు కృష్ణ, జి. రవిశంకర్, సాయి యాదవ్, సుమన్, పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు, మంత్రి కేటీఆర్‌లను కలిసిన కార్పొరేటర్ సామల హేమ ఆశీర్వదాం తీసుకున్నారు. పలువురు నేతలు,కార్యకర్తలు కార్పొరేటర్ సామల హేమకి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## కష్టపడే కార్యకర్తలకు గౌరవం లేదు

- ప్రాధాన్యత కల్పించడంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విఫలం
- కార్పొరేటర్ దంపతులు పద్మ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

బీజేపీ పార్టీలో కష్టపడే నాయకులకు కార్యకర్తలకు సరైన గౌరవం లేదని గత 43 సంవత్సరాలుగా పనిచేసేన సామాన్య కార్యకర్తలను పట్టించుకో వడంలో అగ్రనాయకత్వం విఫలమైందని అందుకే బిజెపి పార్టీకి రాజీనామా చేస్తున్నానని బీఆర్ఎస్‌లో చేరుతానని ఈ సందర్భంగా వారు ప్రకటి ంచారు. శుక్రవారం బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని బిజెపి గద్వాల జిల్లా ఇన్చార్జి బి.వెంకట్ రెడ్డి వారి సతీమణి బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ "గత 43 ఏళ్లుగా పార్టీకి సేవలంది ంచామని, ఆ ఉద్దేశంతోనే అంబర్‌పేట అసెంబ్లీ టికెట్ ఆశించానని కానీ, పార్టీ నుంచి ఎలాంటి సమాధానం రాలేదన్నారు. మనస్థాపానికి గురై పార్టీకి రాజీ నామా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, మిరియాల శ్రీనివాస్, గోవింద అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగ వంతం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో స్పెషల్ ఆఫీసర్స్, తాసిల్దార్లతో గృహలక్ష్మి పథకం, జీవో నెం. 58,59ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 15 నియో జకవర్గాల పరిధిలో ఒక్కొక్క నియోజకవర్గం నుంచి 3వేల మంది లబ్దిదారుల ఎంపికను త్వరగా పూర్తి చేయాల న్నా రు. గృహలక్ష్మి దరఖాస్తుదారులను ఎప్పటికప్పుడు పరిశీ లించి అర్హులైన వారిని గుర్తించి పోర్టల్‌లో నమోదు చేయా లన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో అందించిన గృహలక్ష్మి దరఖాస్తుదారులకు రేషన్ కార్డ్ , ఓటర్ ఐడి, ఆధార్ కార్డ్ , హౌస్‌సైట్, రేకుల షేడ్‌లను ప్రామాణికంగా తీసుకోవాల న్నారు. జీవో నెంబర్ 58,59లో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రే షన్‌ను త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. జీవో 59కు సం బంధించి ఆమోదించిన లబ్ధిదారులు చెల్లించవ లసిన డబ్బులను వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవా ల్సిం దిగా తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ మధుసూదన్, డీఆర్వో వెంకటాచారి, స్పెషల్ ఆఫీసర్లు, మండల తాసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్‌ల రాష్ట్ర అధ్యక్షులుగా కోర్ర ఈశ్వర్ లాల్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో గెస్ట్ లెక్చరర్ల సమస్యలపై పోరాడే వారితో కూడిన నూతన కార్యవర్గాన్ని శు క్రవారం ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో ఉస్మానియా విద్యా ర్థి ఉద్యమ నేత, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పంచాయతీ సెక్రె టరీ ఉద్యోగాన్ని వదులుకున్న నిక్కార్సైన ఉద్యమకారుడు, గిరి జన జాతి సమస్యలపై పోరాడే యోధుడు, కాంట్రాక్టు ,ప్రయివేట్ ఉద్యోగిగా అనేక సంఘాల్లో పనిచేసిన అనుభవమున్న నాయకుడు ప్రస్తుతం గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న కోర్ర ఈశ్వర్ లాల్ ని గేస్ట్ లెక్చలర్ల రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చలర్ల అసో సియేషన్ - (టి.ఎస్. డి.జి.ఎల్.ఏ) నూతన కార్యవర్గం తీర్మానించిన ప్రధానంగా మూడు సమ స్యలు, డిమాండ్స్ పోరాటం చేస్తా మని తెలిపారు. ఐక్యమత్యంతో అందరి సహా య సహకా రాలతో కలిసి పని చేస్తూ సంఘం గౌరవ ప్రతిష్టలు పెం చుతానని తెలియజేశారు. అబ్రాబాద్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ శంకర్ ని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, కొండనాగుల డిగ్రీ కళాశాల గెస్ట్ లెక్చరర్ శివకుమార్‌ని రాష్ట్ర కోశాధికారిగా, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కె. గోపాల్‌గా, రాష్ట్ర స్థాయి గేస్ట్ లెక్చరర్ల కార్యవర్గంలో ఎన్నికైన అధ్యక్షులు, ఆర్గనైజేషన్ సెక్రటరీ కోశాధికారులకు కొండనాగుల, అబ్రాబాద్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ కృష్ణ గోపాల్, బాలరాజు, మల్లేష్, రమేష్, హుస్సేన్ గోపాల్ , గాయత్రీ, ముంతాజ్, మధు బంధు మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే పరిశ్రమల అంతటా స్మార్ట్ ఆవిష్కరణలు

- జి.నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో స్మార్ట్ హ్యాకథాన్ కార్యక్రమం
- విద్యార్థినులను అభినందించిన కాలేజీ యాజమాన్యం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

స్మార్ట్‌ఇండియాహ్యాక్‌థాన్-2023 నేపథ్యంలో హైద రాబాదులోని జి.నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ అండ్ సైన్స్‌ఫర్ విమెన్ (జీఎన్ఐటీసీ)లోని ఇన్నోవే షన్, ఇంక్యుబేషన్ సెల్ ఆధ్వర్యంలో స్మార్ట్‌ఇండియా హ్యాక థాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థినులు స్మార్ట్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్, అగ్రి టెక్, వేస్ట్ మేనేజ్‌మెంట్, సర్క్యులర్ ఎకానమీ, సస్టైన బిలిటీ, ఫుడ్‌టెక్, రిటైల్ సెక్టార్, ఇండస్ట్రీ4.0, ఇతర సేవ లపై ప్రధాన దృష్టి సారించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకునే పరిశ్రమల అంతటా స్మార్ట్ ఆవిష్కరణలు, అద్భుతమైన పరివర్తనల మీద వారి ఆలోచనలను, కార్యాచరణను పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇచ్చినట్లు తెలిపారు. దాదాపు 110 బృందాలు , దాదాపుగా 30 హార్డ్‌వేర్ సొల్యూషన్‌లు, 80సాఫ్ట్‌వేర్ సంబంధిత ప్రాజెక్ట్ లతో హ్యాకథాన్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. విద్యార్థినులు తమ ఆలోచనలను ప్రోటోటైప్ దశకు తీసుకెళ్లడం,ాని నుండి కనీస ఆచరణీయ ఉత్పత్తిని ఎలా తయారు చేయాలనే దానిపై అవగాహన పొందడమే కాకుండా, వారు పరిష్కరిస్తున్న సమస్య నివేదికలకు సంబంధించిన వ్యాపార అంశాలపై కూడా స్పష్టత సాధించినట్లు వారు తెలిపారు. భవిష్యత్ వ్యాపారవేత్తలుగా, వారి ఆలోచన లను వాస్తవిక స్థాయికి తీసుకెళ్లగల ఆత్మవిశ్వాసం పొత్సా హిక విద్యార్థినులకు జీఎన్ఐటీఎస్ వేదికగా నిలిచిం దన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.రమేష్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని నూతన ఆవిష్కరణల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో వినూత్న ఆలోచనలు, కొత్త ఆవిష్కర ణలను కనుగొనడంలో ఉత్సాహం చూపుతున్న విద్యార్థి నులను, కళాశాల ప్రిన్సిపాల్ కె.రమేష్‌రెడ్డి, ఎస్.కళ్యాణి డీన్ ఐఅండ్‌ఐలు అభినందించారు.

## సనత్‌నగర్ డివిజన్ ఉదయనగర్ కాలనీలో ఎస్ బేకరీ ప్రారంభం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

సనత్‌నగర్ డివిజన్ ఉదయనగర్ కాలనీలో శు క్రవారం నూతనంగా ఎస్‌బేకరీని నిర్వాహకులు సుష్మ, ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి ఇరిగేషన్ డిపార్టుమెంట్ చైర్మన్, సముద్రాల వేణుగోపాలచారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కార్పొరేటర్, కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నమన శేషు కుమారి, డివిజన్ అధ్యక్షులు కొలనుబాల్‌రెడ్డి, అమీర్పేట్ డివిజన్ అధ్యక్షులు హను మంతరావు, సనత్ నగర్ ప్రధాన కార్యదర్శి పుట్టల శేఖర్, ఉదయనగర్ కాలనీ అధ్యక్షులు నీతి పూడిశ్రీకాంత్, వి. శ్రీనివాస్, ఎం.సాంబశివరావు, ఇందిరా, వి.కిరణ్, కోటేశ్వ రరావు, రామ్మోహన్‌చారీ, మురళి, నీతిపుడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మేడ్చల్-ఉప్పల్
శనివారం | సెప్టెంబర్ 23, 2023 | www.navatelangana.com

## సాంఘీక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ హనర్స్‌లో ప్రవేశాలు ప్రారంభం



**నవతెలంగాణ-శామీర్‌పేట**

మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల (జగద్గిరిగుట్ట)లో డిగ్రీలో ఈ సంవత్సరం నుంచి నూతన కోర్సు బీఎస్సీ హనర్స్ (నాలుగు సంవత్సరాల కంప్యూటర్ సైన్స్ కోర్సు)ను ప్రవేశపెడుతున్నామని, 2023-24 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు ప్రారంభం అయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇస్రత్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల ఇంటర్మీడియట్ (ఎంపీసీ) పూర్తి చేసిన విద్యార్థులు దోస్తు రిజిస్ట్రేషన్ నెంబరు, తమ ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు, కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకుని వచ్చి కళాశాలలో సంప్రదించాలని ఆమె కోరారు.

## యూజీడీ అధికారులతో కార్పొరేటర్ సమావేశం



**నవతెలంగాణ-కాప్రా**

చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలోని యూజీడీ,వాటర్ వర్క్స్ సమస్యలపై అధికారులు డీజీఎం సతీష్, ఏఈ రోహిత్‌లతో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుక్రవారం సమావేశ మయ్యారు. పెండింగ్ లో ఉన్న పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ సూచించారు.

# ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి



- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్
- జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో సమావేశం

**నవతెలంగాణ-కీసర**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా సాధారణ ఎన్నికలకై అధికారులందరూ సిద్ధంగా ఉండాలని ఈ విషయంలో సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కీసర మండలం బోగారం గ్రామం లో ని హెూలీమేరీ ఇంజినీరింగ్ కాలేజీలో జిల్లాకు చెందిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులు (ఈఆర్వోలు), రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), 16 మంది జిల్లా నోడల్ ఆఫీసర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు సంబంధించి అధికారులందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం అధికారులు ఎన్నికలకు సంబంధించి ఎంత సంసిద్ధంగా ఉన్నారనే వివరాలను తెలుసుకొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు సంబంధించి ఆదేశాలను జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలని వివరించారు. జిల్లాలోని ఎన్నికల కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అంశాలపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. జిల్లాలో ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఇప్పటి నుంచే అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి జరిగే తదుపరి సమీక్ష సమావేశాన్ని త్వరలో నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి అధికారులందరూ సమగ్ర సమాచారం, పూర్తి వివరాలతో హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, ఎస్డీసీఎల్‌పి సైదులు, కీసర, మల్కాజిగిరి ఆర్డీవోలు రాజేష్ కుమార్, రిటర్నింగ్ ఆఫీసర్ రవి కిరణ్, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. అశోక్

**నవతెలంగాణ-కాప్రా**

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. అశోక్ డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అంగన్వాడి సమ్మె 12 వ రోజు కొనసాగింది. ఈ.సీ.ఐ.ఎల్ .కేంద్రంలో సి.ఐ.టి.యు ఆఫీసు నుంచి ఈ. సి. ఐ .ఎల్ చౌరస్తా వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్ కు రూ. పది లక్షలు, హెల్పర్స్‌కు రూ. ఐదు లక్షలు, పీఎఫ్, ఈఎస్ఐ, తదితర సౌకర్యాలు కల్పించాలని సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వం సమస్యకు పరిష్కారం చూపకపోగా పైనుంచి బెదిరింపులకు పాల్పడటం మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం నియంత ధోరణితో పోలీసులను ఉపయోగించి అణిచివేసే పద్ధతులను మానుకోవాలని హితవు పలికారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లను బెదిరించాలనే ధోరణి మానుకోవాలని, ప్రజాస్వామ్యంలో సమస్యలను పరిష్కారించాలని అడిగే హక్కు ఉద్యోగులకు, కార్మికులకు ఉంటుందని, పాలకులు పరిష్కారం చూపే మార్గాలను అన్వేషించాలని కోరారు. బినామీలను సృష్టించుకుని కొంతమందితో అందరినీ బెదిరించాలని ఈ ప్రభుత్వం చూస్తున్నదన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళనలు, పోరాటాలు ఉధృతంగా ఉంటాయని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తీసుకుంటారని, ఈ ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి వారి సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి,జి .సునీత, బి. శోభారాణి , సీఐటీయూ నాయకుడు జి .శ్రీనివాసులు, పి. గణేష్, అంగనవాడి యూనియన్ నాయకులు రెమ్య, రేణుక, సువర్ణ, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పి .శివరాణి, బాలమణి ,వీరమని భాగ్యరేగ రేణుక, అంజమ్మ సీఐటీయూ మేడ్చల్ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్ మున్సిపల్ అభివృద్ధికి కృషి



- మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

**నవతెలంగాణ-ఘట్కేసర్**

ఘట్కేసర్ మున్సిపల్ అభివృద్ధికి తగిన కృషిని చేస్తున్నట్టు మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చైర్‌పర్సన్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ అభివద్ధి కోసం పాలకవర్గం తీర్మాణంతో నిధులు కేటాయించుకోవడం జరిగిందని, ప్రతీ వార్డు అభివద్ధి కోసం రూ. 10 లక్షల చొప్పున రూ. కోటి ఎనభై లక్షలు, అదేవిధంగా ఎలక్ట్రికల్ స్ట్రీట్ లైట్ 3 వైర్ రూ. 50లక్షలు , వినాయక నిమజ్జనం ఏర్పాట్లు రూ. 12లక్షలు , రోడ్డు మరమ్మత్తులకు రూ. 10 లక్షలు, యూజీడీ మరమత్తులు రూ. 20లక్షలు , బోర్ మోటార్ మరమత్తులు, బోర్వెల్ వేసేందుకు రూ. 30 లక్షలు, సీసీ కెమెరాలు ఏర్పాటుకు రూ. 20 లక్షలు, ఇతర పనులకు రూ. 21 లక్షలు, మొత్తం రూ. మూడు కోట్ల నలభై మూడు లక్షలు తీర్మానం చేసుకున్నామని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి ఘట్కేసర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి, కమిషనర్ ఎండీ సాబీర్, అలీ కౌన్సిలర్లు, చందుపట్ల వెంకట్ రెడ్డి, కొమ్మగొని రమాదేవి, బొక్క సంగీత, బండారి ఆంజనేయులు, కొమ్మిడి అనురాధ ,నస్రీన్ సుల్తానా, సల్లూరి నాగజ్యోతి, చిలుకూరి హేమలత, బర్ల శశికళ, కడుపోల్ల మల్లేష్ మేకల పద్మారావు ,షేక్ జహంగీర్ , బండారి వసంత ,బత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**నవతెలంగాణ-కీసర**

నాగారం మున్సిపాలిటీలో అభివృద్దే పనులే తమ లక్ష్యంగా పనిచేస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం.14 రామకష్ణ నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. ఆరు లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డును చైర్మెన్ ప్రారంభించారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.దశల వారిగా ఆయా కాలనీ లల్లో అభివద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్ , కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన బండారి లక్ష్మారెడ్డి

**నవతెలంగాణ-ఉప్పల్/కాప్రా**

మంత్రి సత్యవతి రాథోడ్‌ను వారి కార్యాలయంలో బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో మరోసారి గులాబి జెండా ఎగరవేసి సత్తా చాటాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్ రెడ్డి, కౌకొండ జగన్, నిదనకవి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



**నవతెలంగాణ-ఉప్పల్**

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన గణనాధునికి వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఉప్పల్ సీఐ గోవిందరెడ్డి, ట్రాఫిక్ సీఐ అశోక్, ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ గౌడ్, సబ్ రిజిస్ట్రర్ సురేందర్, ఎస్సైలు చిరంజీవి, చంద్రశేఖర్, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న నాగేశ్వరావు, బీఆర్ఎస్ నాయకులు నందికొండ శ్రీనివాస్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డిలు పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన ప్రసాదాన్ని దిల్ సుఖ్ నగర్ పీఆర్ఆర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ పాలకొలను రమేష్ రెడ్డి, వారి కుటుంబం సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతుల వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుకుట్ల నరోత్తం రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు వేముల తిరుపతిరెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు పల్లా మహేందర్ రెడ్డి, కార్యనిర్వహణ అధ్యక్షులు దూపాటి సురేష్ ఉపాధ్యక్షులు మాదిరాజు సురేష్ కుమార్, పారేల్లి సాగర్, ఏపీ శ్రీధర్ రావు, కోశాధికారి రెడ్డిమల్ల యాదగిరి, సంయుక్త కార్యదర్శులు గ్యారంపల్లి శివాజీ, మునుకుంట్ల అశోక్, దాసరాజు, గుత్తి శేఖర్ ముఖ్య సలహాదారులు కొలనుపాక చంద్రమౌళి, కంచు శ్రీనివాస్, జర్నలిస్టులు నరసింహారెడ్డి, శ్రావణ్, నవీన్ రెడ్డి, ఉదయ్ కుమార్, పవన్, నాగరాజు బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాధుని నిమజ్జనం



**నవతెలంగాణ-ఘట్కేసర్**

బీజేపీ కార్యాలయంలో 5 రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలం దుకున్న విఘ్నేశ్వరుడి నిమజ్జనం కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర స్థానిక సంస్థల అధ్యక్షులు, రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొ న్నారు. శుక్రవారం బైక్ ర్యాలీతో వెళ్లి ఎదులబాద్ లక్ష్మీనారాయణ చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం నవరాత్రుల సందర్భంగా నిమజ్జనం కోసం ఏర్పాటుచేసిన పనులను పరిశీలించారు. స్థానిక వార్డు సభ్యులు బేల సురేష్, ఎస్సై శేఖర్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, బసవ రాజు గౌడ్, రావుల శ్రీకాంత్, శివ నాయక్, గుండె నరేష్, అజయ్ యాదవ్, బాబు, నరేందర్ రెడ్డి, అనిల్, రాజశేఖర్ రెడ్డి, శివ సాయి, నరేష్, వంశీ తదితరులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు సీపీ సన్మానం



**నవతెలంగాణ-ఉప్పల్**

రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ ఉప్పల్ నుంచి సీపీ ఆఫీస్ వరకు వెళుతున్న సమయంలో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఈశ్వర్ రావు పీసీ 10844 కెనరా పాయింట్ వద్ద సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకు గాను సీపీ అభినందించి వెయ్యి రూపాయల నగదు బహుమతిని అందించారు. కుషాయిగూడ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ రవీందర్ ను కూడా అభినందించారు భవిష్యత్తులో కూడా విధులు ఇలాగే చక్కగా నిర్వర్తిస్తూ మరిన్ని బహుమతులు అందుకోవాలని కమిషనర్ ప్రోత్సహించారు.



మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో తెలంగాణ సంస్కృతి కళా మండలి సౌజన్యంతో శ్రీ విఘ్నేశ్వరుడి ఆడియో, వీడియో పాటల సీడీని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాటల రచయిత, గాయకురాలు పాట రాజేశ్వరి, చిగుళ్ల శ్రీనివాస్. బెల్లం ఘట్టయ్య. భూమండ్ల శ్రీశైలం, సీతల వీరాస్వామి, చౌదరి పల్లి పర్వతాలు, ప్రవీణ్, రాజు, శ్రావణి, పాట మహేష్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా

## సెంట్రల్ సర్వే యూనిట్ అధ్యక్షుడిగా మహమ్మద్ అబ్దుల్ సలీం




**నవతెలంగాణ-సిటీబ్యూరో**

టీఎన్జీవో యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్)ఆదేశాల మేరకు సెంట్రల్ సర్వే యూనిట్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనిట్ అధ్యక్షుడిగా మహ మ్మద్ అబ్దుల్ సలీం, కార్యదర్శిగా అంజనేయులు, ఉపాధ్యక్షురాలుగా ఈ.సావిత్రి, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్.విశాలాక్షి, కోశాధికారిగా ఎమ్. రాజేశ్వరి, కార్యనిర్వా హక సభ్యులుగా మీర్ యూసుఫ్ అలీ, హేమలత ఎన్నిక య్యారు. ఎన్నికల అధికారిగా వైదిక్ శస్త్ర, సహాయ ఎన్నికల అధికారిగా ఏ.ఎం.శ్రీధర్ నాయుడు వ్యవహరించారు. నూతన సభ్యులకు ఎలక్షన్ ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు, జిల్లా యూనియన్ అధ్యక్షులు డాక్టర్ ముజీబ్, కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, ఎలక్షన్ అధికారి వైదిక్ శస్త్ర, సహా ఎలక్షన్ అధికారి శ్రీధర్ నాయుడులను సన్మానించి, జిల్లా సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ నూతన యూనిట్ సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందిస్తూ.. రానున్న రోజుల్లో బంగారు తెలంగాణ ఏర్పాటులో ఉద్యోగులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## పేదల కోసమే గృహలక్ష్మీ పథకం



- కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి

**నవతెలంగాణ-కీసర**

పేదల కోసమే ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకం ప్రవేశ పెట్టిందని అర్హులైన లబ్దిదారులు వినియోగించుకోవాలని 15 వ వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీకి చెందిన లబ్దిదారులకు అలాట్మెంట్ పత్రాలను ఆయన అందజేశారు.అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ స్వంత స్థలం ఉన్న లబ్దిదారులు ఒక్కరికి మూడు లక్షలు ప్రభుత్వ సహాయంగా ఇస్తుందని, వెంటనే ఇంటి నిర్మాణం చేపట్టి ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ ఆధం షఫీ, బీఆర్ఎస్ 15వ వార్డ్ అధ్యక్షులు రాపోలు ప్రవీణ్, ఈస్ట్ గాంధీనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కిష్టారెడ్డి, జనరల్ సెక్రటరీ వంకోజు శ్రావణ్ కుమార్, సభ్యులు . వెంకటరమణయ్య, రాంబాబు పాల్గొన్నారు.



ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్‌లో గణేష్ మండపంలో శుక్రవారం ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని బండారి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. నవతెలంగాణ-ఘట్కేసర్



చర్లపల్లి డివిజన్‌లోని రెడ్డి కాలనీలో నేతాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాన్నికార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా



## వెంకట్ రాజ్ ఆధ్వర్యంలో అన్నదానం

**నవతెలంగాణ-మేడ్చల్**

టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ కంభం వెంకట్ రాజ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ ముదిరాజ్ సంఘం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కంభం వెంకట్ రాజ్ కుమారుడు అంజన్ రాజ్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కపా కటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షులు జీ.పరమేష్, నీరుడి శ్రీరామ్, సర్పంచ్ బాబు యాదవ్, ఎంపీటీసీ రఘు,కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు ఆర్.మల్లారెడ్డి,నక్క మల్లికార్జున్, ఎస్.సౌమిత్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మల్లెల కష్ణ,తుపాకుల కృష్ణ, కోలా వెంకటేష్,ప్రభాకర్,సోమేశ్,దేవేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## జీహెచ్ఎంసీ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



- జీహెచ్ఎంసీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేపీసీ నేతలు

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ కార్మికులకు కనీసం వేతనం రూ.24వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రేటర్ హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. శుక్రవారం (సీఐటీయూ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, బీఎంఎస్, బీఆర్టీయూ, టీఎన్‌టీయూసీ, ఏఐయూటీయూసీ సంఘాల) జేఏసీ అధ్వర్యంలో జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్ జోన్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించారు. అనంతరం జోనల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డికి జేఏసీ నాయకులు జె.వెంకటేష్, ఏసురత్నం, రెబ్బా రామారావు, ఎ.శంకర్, రాజేశం, ఆర్.వాణి, చందు యాదవ్, అంజాద్ కలిసి మెమోరాండం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర 2వ పీఆర్సీ (రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు) అమలు తేదీ నుండే జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ కార్మికులకూ ఐఆర్, పీఆర్సీ అమలు చేయాలన్నారు. జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మిక, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.పారిశుధ్య సేవల్లో ప్రయివేటీకరణ చర్యలను ఉపసంహరించాలని, రాంకీ తదితర ప్రయివేట్ కంపెనీలతో జీహెచ్ఎంసీ పనులు చేయించరాదన్నారు. గతంలో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. బయో మెట్రిక్ హాజరు పట్టీలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని, అక్రమంగా పట్టుకున్న బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. జీహెచ్ఎంసీ పార్కుల్లో పనిచేస్తున్న వర్కర్లు, హౌస్ కీపింగ్ వర్కర్లకూ పారిశుధ్య కార్మికులతో సమానంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని, జీహెచ్ఎంసీ కార్మికులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలన్నారు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో తొలగించిన డ్రైవర్లు, వర్కర్లను తిరిగి పనిలోకి తీసుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఎలకు కనీస వేతనాలు రూ.30వేలకు పెంచాలని, జీహెచ్ఎంసీ ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలన్నారు. దహన సంస్కారాలకు రూ.20వేలు చెల్లించాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.



వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా లక్ష్మీనగర్, చైతన్యనగర్, ఇంద్రనగర్, బక్షిగుడ, మంగాపురం, వేంకటేశ్వరనగర్, ఓల్డ్ మీర్పేట్, శాంతినగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాధుని మండపాలను బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాలనీవాసులకు శుభాకాంక్షలు తెలియజేసి అన్నదానం ప్రారంభించారు. నవతెలంగాణ-కాప్రా

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీలో రూ.75 లక్షలతో వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ సహకారంతో ఎటువంటి నిధుల కొరత లేకుండా నియోజకవర్గంలోని ప్రతి కాలనీ, బస్తీలలో మౌలిక వసతులు కల్పించాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మెన్ మన్నే రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జనరల్ సెక్రటరీ సిద్దిక్, సీనియర్ నాయకులు మన్నే బలేష్, శ్రీనివాస్ రెడ్డి, అత్తిరి మారయ్యా, రహ్మాన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## థియేటర్ ఆర్ట్ కోర్స్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న దొడ్ల రామకృష్ణ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని జయశంకర్ కాలనీలో, యునైటెడ్ వే ఆఫ్ హైద్రాబాద్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన థియేటర్ ఆర్ట్ కోర్స్ ముగింపు వేడుకలకు, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువనేత మాట్లాడుతూ థియేటర్ ఆర్ట్ కోర్స్ అనేది చాలా విలువ కలిగిన కోర్స్ అని, ఇలాంటి కోర్స్‌ను ఈ సంస్థ వారు పేద పిల్లలకి ఉచితంగా శిక్షణ ఇస్తున్నందుకు, సంస్థ బృందానికి అభినందనలు తెలియచేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో బోయ కిషన్, ఖరీమ్, కృష్ణ, బులెట్ రవి, రెహ్మాన్ అలీ, రవీందర్, షేక్ బిబి పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- లేకుంటే 25 నుంచి సమ్మె
- ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి
- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె.ఉన్నికృష్ణన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, లేదంటే ఈ నెల 25వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె.ఉన్నికృష్ణన్ అన్నారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కల్యాణి అధ్యక్షతన శుక్రవారం యూనియన్ జిల్లా కమిటీ సమావేశం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశాల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, రూ.10 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాలతో అదనపు పనులు చేయించవద్దన్నారు. ఈ నెల 24వ తేదీ లోపు సమస్యలు పరిష్కరించకుంటే ఆ తర్వాతి రోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా నాయకురాలు జయప్రద, రాధ, కోమల, యాదమ్మ, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వట్టె జానయ్యకు, అతని కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలి

- జగదీశ్వర్ రెడ్డిని మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలి
- ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్, జాతీయ ఓబీసీ నాయకులు సూరజ్ మండల్ యాదవ్, భారత యాదవ సమితి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీసీ నాయకుడైన ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక ఆయనపై రాష్ట్ర మంత్రి జగదీశ్వర్‌రెడ్డి తన అనుచరులతో అక్రమంగా ఒక్క రోజు 70 కేసులు బనాయించారని ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్, జాతీయ ఓబీసీ నాయకులు సూరజ్ మండల్ యాదవ్, భారత యాదవ సమితి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేశ్ యాదవ్ అన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో వారు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. జానయ్య యాదవ్, అనుచరులను, బంధువులను పోలీసులు మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రోత్బలంతో వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. జానయ్య, అతని కుటుంబ సభ్యులకు మంత్రి జగదీశ్వర్ రెడ్డితో ప్రాణహాని ఉందని, అతనికి రక్షణ కల్పించాలన్నారు. మంత్రి, అతని కుటుంబ ఆస్తులపైన సీబీఐ విచారణ, ఈడీ దర్యాప్తులు చేపట్టాలని కోరారు. జగదీశ్వర్‌రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

## నిమ్స్‌లో లుకేమియా రోగులకు నాణ్యమైన వైద్యం

- నిమ్స్ డైరెక్టర్ బీరప్ప

నవతెలంగాణ-సిటీబ్యూరో



పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో లోకేమియా వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్టు ఆస్పత్రి డైరెక్టర్ నగరి బీరప్ప పేర్కొన్నారు. గతంలో ఈ వ్యాధి వస్తే జీవితం అయిపోయిందని ఆందోళన చెందే వారన్నారు. శుక్రవారం క్రానిక్ మైలాడ్ లుకేమియా (సీఎంఎల్) దినోత్సవం సందర్భంగా ఆస్పత్రి లెర్నింగ్ సెంటర్‌లో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి సదాశివుడుతో కలిసి డైరెక్టర్ పాల్గొని మాట్లాడారు. లుకేమియా వచ్చిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇప్పుడున్న సాంకేతికతతో సరైన సమయంలో వైద్యం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని చెప్పారు. బోన్మారో లాంటి చికిత్సలతో వ్యాధిని నియంత్రించే వెసులుబాటు ఉందన్నారు. మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి సదాశివుడు మాట్లాడుతూ.. సీఎంఎల్ దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తామని, ఇందులో వస్తున్న మార్పులతోపాటు దీనిపై మరింత విస్తతంగా రోగులకు అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. తొలి దశలోనే ఈ వ్యాధిని గుర్తిస్తే మందులతో పూర్తిగా నయం చేయొచ్చని చెప్పారు. క్రమం తప్పకుండా జాగ్రత్తలు, కొన్ని నెలల పాటు మందులను వాడితే ఆ తర్వాత పూర్తిగా మందులను వాడాల్సిన అవసరం ఉండదని చెప్పారు. నిమ్స్‌కి వచ్చే రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించడం తోపాటు వేగంగా వైద్యం అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎంఎల్ వ్యాధితో చికిత్స పొందుతున్న రోగులు, వారి వారి అనుభవాలను నిమ్స్‌లో వారికి అందుతున్న వైద్య సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆంకాలజీ డాక్టర్ మెహర్ లక్ష్మి, ఇతర వైద్య సిబ్బంది, సీఎంల్ రోగులు, వారి సహాయకులు పాల్గొన్నారు.

## ఐక్యతకు నిదర్శనాలు వినాయక నవరాత్రి ఉత్సవాలు



- కార్పొరేటర్ బి. విజయశేఖర్ గౌడ్
- పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఐక్యతక నిదర్శనాలు వినాయక నవరాత్రి ఉత్సవాలని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5 వ రోజు శుక్రవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి లోని నందనగర్ ప్రాంతంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఎం. ప్రతాప్ తో కలిసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు లలిత స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షులు బి. కార్తీక్ గౌడ్, మాజీ అధ్యక్షులు హరిబాబు, నాయకులు ఎస్.కే. బాబు మియా, సాయిగౌడ్, మురళి కృష్ణ, ఉరడి దాస్, శంకర్, ఇటిక్యాల రాజేష్ గౌడ్, లింగం, గౌస్ పాల్గొన్నారు.

### ఆదర్శనగర్ లో..

డివిజన్ పరిధి ఆదర్శనగర్ లో స్థానిక కాలనీవాసులు ఏర్పాటుచేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఆదర్శనగర్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య సభ్యులు కోటేశ్వరరావు, నాగభూషణం, నారాయణ గౌడ్ ,శివలాల్, తదితరులు పాల్గొన్నారు.



### జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో...

డివిజన్ పరిధి కూనమహాలక్ష్మినగర్ బతుకమ్మ కుంట సమీపంలోని వినాయక మంటపం వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యువ నాయకులు కొలుకుల జైహింద్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువ నాయకులు కొలుకుల సాయినరసింహ, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు పేర్తి విటల్ ముదిరాజ్ ,నాయకులు దోపతి సంపత్ రెడ్డి, గంగ సంతోష్ గుప్త, తిరుపతిరావు, కేతరాజు, శ్రీనివాస్, హనుమంతు పాల్గొన్నారు.





139 డివిజన్ ( ఈస్ట్ ఆనంద్ బాగ్ ) లోని సత్య రాఘవేంద్ర కాలనీ ( లంబడి బస్తి ) లో వినాయక మండపంలో శుక్రవారం నాడు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నందికంటి శ్రీధర్ గారు గణనాధుని పూజలో మరియు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, ఉమేష్ సింగ్, రెబ్బ వాసు, శ్యామ్ రావు, పవన్, మార్షల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాన-మల్కాజిగిరి

## తాజా టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ జితేంద్రనాథ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మచ్చబొల్లారం డివిజన్ పరిధిలో తాజా టిఫిన్ సెంటర్‌ను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ప్రారంభించారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి అవకాశాలు ఎంచుకుని వ్యాపారం చేసి ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకోవాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆయన శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అనురాగ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అనురెడ్డి, నాగేందర్ రెడ్డి, రమణారెడ్డి, నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



- కార్పొరేటర్ జితేందర్ నాథ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న బిటీ ,సీసీ రోడ్డు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ జితేంద్ర నాథ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన జోనల్ కమిషనర్ మమత ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ... డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. తన వినతికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, త్వరలో ఆయా పనులు చేపడతామని కార్పొరేటర్ తెలిపారు.

## వివాహానికి ఆర్థిక సాయం అందించిన రాజేశ్వర్ రావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని శాంతి నగర్‌లో నివాసముంటున్న ఫర్జానా బేగం రెండో కుమార్తె ఆశా బేగం ,వివాహ కానుకగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అందజేశారు. భర్త చనిపోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఫర్జానా బేగం కూతురు పెళ్లి వచ్చేవారం ఉందని స్థానిక కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు రూ.10,000 స్థానిక కార్యకర్తల ద్వారా ఆర్థిక సహాయాన్ని వారికి అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు,రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు శ్రీనివాస్ గౌడ్, డివిజన్ నాయకులు కృష్ణప్రియ,శంకర్ రెడ్డి, సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-బాలానగర్

వినాయక చవితి నవరాత్రుల సంబరాల్లో భాగంగా గురువారం తెలంగాణ దళిత సంక్షేమ సంఘం సభ్యులు బోయిన్ పల్లి గణేష్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు సంక్షేమ సంఘం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆదిమూల రాము మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరికీ వినాయకుడి ఆశీస్సులు ఉండాలన్నారు. గణపతి నవరాత్రులు జరిగే ఈ తొమ్మిది రోజులు ప్రజలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో, నియమనిష్ఠలతో గణనాథుని పూజించి, తగిన జాగ్రత్తలు తీసుకుని గణనాథుడిని నిమజ్జనం చేసి పూజా కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సుంకే రమణ, కార్యనిర్వాహక అధ్యక్షురాలు దీప్తి, కోఆర్డినేటర్ మేడి అశోక్, కమిటీ సభ్యులు, అర్చక స్వాములు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

భారతదేశంలో కులమతాలకతీతంగా వినాయక నవరాత్రోత్సవాలను జరుపుకుంటారని, భిన్నత్వంలో ఏకత్వానికి ఇది నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆయా మండపాలను కె.యం.ప్రతాప్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. రంగారెడ్డి నగర్ డివిజన్ , నందనగర్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై , స్థానిక కార్పొరేటర్ బి విజయ శేఖర్ గౌడ్ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కె. యం. ప్రతాప్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వాహకులు, భక్తులు ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలలో గణేష్ మండప నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, స్థానికులు రైతులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



## సీఎం సహాయనిధి నిరుపేదలకు భరోసా



- ఎమ్మెల్యే కేపి వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 38 మంది నిరుపేదలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా రూ.37,48,000 విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి శుక్రవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత నందించడం సంతోషంగా ఉందని తెలిపారు. సీఎం సహాయ నిధి నిరుపేదలకు భరోసానిస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనిలో 30 లక్షలతో సీసీ రోడ్డు పనులను శుక్రవారం కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో డీఈ లౌక్యా, ఏఈ శ్రీకాంత్,వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్,నాయకులు డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, బాబు,సత్యనారాయణ,సంపత్ రావు,గపూర్, కాలని వాసులు సత్యనారాయణ, జనార్ధన్, ప్రసాద్ గౌడ్, మల్లేష్ గౌడ్, సుధాకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేటర్ ప్రత్యేక పూజలు

ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్‌లో వినాయక మండపంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ. లౌక్య, బాబు, సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, రమణ, మల్లేష్ గౌడ్, పద్మా తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మల్కాజిగిరి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన.వినయ్ జన్మదిన వేడుకను మా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరిలో శుక్రవారం చౌరస్తా గాంధీ పార్క్‌లో ఏర్పాటు చేసిన జన్మదిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోఆర్డినేటర్ శన్ముఖా రావు తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళ అధ్యక్షురాలు విచ్చేసి కేక్ కట్ చేయించి, శాలువతో సత్కరించారు. అనంతరం ఆయన మట్లాడుతు వికలాంగుల హక్కుల కోసం, సంక్షేమం కోసం, నిరంతరం శ్రమించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ఈ సందర్భంగా నా ఊపిరి unantha వరకు నా తోటి వికలాంగుల కోసం నా జీవితం అంకితం చేస్తానని ప్రమాణం చేశాను. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు ఎస్.శాంతా బాయి మండల అధ్యక్షురాలు బి.లక్ష్మీ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ఫ్లైఓవర్ పనులు



- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్

ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు, ప్రజలు అత్యంత వేగవంతంగా, సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు వీలుగా జనజీవనం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో, ట్రాఫిక్ సమస్యను, అవసరమైన చోట ఫ్లైఓవర్లను నిర్మిస్తూ ముందుకు సాగుతున్నామని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని రద్దీగా ఉండే అత్యంత కీలకమైన ఫతేనగర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి తగు ప్రతిపాదనలను, దక్షిణ మధ్య రైల్వే అధికారుల నుంచి లభించిన అనుమతుల అనంతరం జీహెచ్ఎంసీ అధికారులు స్థానికులతో కలిసి భూసేకరణ నిమిత్తం సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా రూ.66 కోట్లతో చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ విస్తరణ పనులలో భాగంగా రహదారి విస్తరణ పనుల కొరకు స్థానికులతో జీహెచ్ఎంసీ సీసీపీ రాజేందర్ నాయక్, స్థానిక కార్పొరేటర్ నేతృత్వంలో సమావేశమై వారి సమస్యలను సందేహాలకు క్షుణ్ణంగా వివరణ ఇచ్చి భూ సేకరణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఫ్లై ఓవర్‌పై అధికారులు రూపొందించే ప్రతిపాదనలతో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పురపాలక మంత్రి కేటీఆర్‌తో ప్రత్యేకంగా సమావేశమై సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసు కున్నారని తెలిపారు. ఈ ఇరుకైన ఫతేనగర్ ఫ్లైఓవర్ దారుల్లో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తు ఒడటంతో ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నాయని, ఫలితంగా వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. అనుమతులు రావడంతో ఈ ఫ్లైఓవర్ నిర్మాణ విస్తరణ పనులను త్వరలో అధికారులు ప్రారంభించనున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పనులు ప్రారంభిస్తే ఆటంకాలు ఎదురయ్యే అవకాశముందన్నారు.

## నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చా మని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రజా సమస్యలపై కేపీహెచ్‌బీ డివిజన్ పరిధి లోని కేపీహెచ్‌బీలో స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, మహిళలు మంగళ హారతులతో, పూలు చల్లుతూ స్వాగతం పలికారు. అనం తరం ఎమ్మెల్యే సైతం ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో స్థానికులు చిన్న చిన్న సమస్యలు తన దృష్టికి తీసుకొని రాగా వాటి పరిష్కారం కోసం కావాల్సిన చర్యలు తీసుకోనున్నామని అన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్‌లు, గృహలక్ష్మి పథకాలను అందజేస్తున్నామని, రానున్న ఎన్నికలలో ప్రజలు తమను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం

## ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవ తెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని హెచ్‌ఎంటీ శాతవాహన నగర్‌లో నెలకొన్న పలు సమస్యలు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, జలమండలి అధికారులతో, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హెచ్‌ఎంటీ శాతవాహన నగర్ కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ,సమస్యలను పరిగణలోకి తీసుకోని, వారి విజ్ఞప్తి మేరకు కాలనీలలో పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మేనేజర్ ప్రశాంతి, ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు అందే నర్సింహ, రామ కోటేశ్వర రావు, యాది రెడ్డి, మదన్ మోహన్, సీత రాముడు పాల్గొన్నారు.

## నేడు పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన



**నవతెలంగాణ- చైతన్యపురి**

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేయనున్నట్టు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ తెలిపారు. టెలిఫోన్ కాలనీ జ్ఞాన సరస్వతి దేవాలయం పక్కన కాలనీ స్థలంలో దాదాపు రూ.36 లక్షలతో టెలిఫోన్ కాలనీ అసోసియేషన్ మహిళా భవన్ పనులు, రామకృష్ణాపురం కాలనీ పార్కులో దాదాపు రూ.13 లక్షలతో ఓపెన్ జిమ్, చిత్రా లేఔట్ కాలనీలో రూ .89 లక్షలతో బీటీ రోడ్లు, రూ.11 లక్షలతో డివైడర్ సుందరీకరణ, రూ.8 లక్షలతో పార్క్ డెవలప్మెంట్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన అనితా నాయక్



**నవతెలంగాణ - సంతోష్ నగర్**

లోక్ సభలో మహిళా బిల్లు ఆమోదం పొందడం హర్షణీయమని హైదరాబాద్ మలక్‌పేట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంగోత్ అనితా నాయక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా అనితా నాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితల చొరవతోనే మహిళా బిల్లు ఆమోదం అయిందని అన్నారు.

## కేసీఆర్ హయాంలోనే ఆలయాలకు పునర్దశ



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**నవతెలంగాణ -చైతన్యపురి**

సీఎం కేసీఆర్ హయాంలోనే తెలంగాణలోని దేవాలయాలకు పునర్దశ వచ్చిందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ చిత్రా లే ఔట్‌లో ఆలయ నిర్మాణం కోసం స్థలం, అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించినందుకు డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. అనంతరం నగేష్ మాట్లాడుతూ చిత్రా లేఔట్ కాలనీలో బీటీ రోడ్ల కోసం రూ.90 లక్షలు, డివైడర్ మీద గ్రిల్ పనుల కోసం రూ.11 లక్షలు, పార్కులో సుందరీకరణ నిమిత్తం రూ.8లక్షలు, కాలనీలో ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించినందుకు గాను మంత్రి సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు. ఆయన వెంట గౌరవ అధ్యక్షులు రేగట్టే సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదా కృష్ణారెడ్డి, సలహాదారులు మర్రి సత్యనారాయణ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాఘవరెడ్డి, ఉపాధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్, కిషోర్ రెడ్డి, శరత్, రామచందర్ రావు, నాగేంద్రయ్య, దివాకర్ రావు, నర్సింగరావు, నరేందర్, సత్యనారాయణ, స్వామి రావు, చెర్లకోల సుధాకర్ రెడ్డి, గుప్తా, ఉదయ్ శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, ప్రకాష్, తిరుపతి రావు, అంజయ్య పాల్గొన్నారు.

## మహిళా ఆర్థికాభివృద్ధికి సకాలంలో రుణాలు అందించాలి

- ఆటోలో చెత్తను ఎందుకు వేయడం లేదో పరిశీలించాలి
- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

నగరంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదం చేసే విధంగా రుణాలు అందించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. శుక్రవారం అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా నగరంలో అమలు చేస్తున్న పథకాలపై కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్‌లో మహిళా సంఘాలు నిర్మాణాత్మక సహజంగా అందించే విధంగా కషి చేయాలన్నారు. నగరంలో పలు కాలనీలలో ఇంటి చెత్తను ఇష్టానుసారంగా పడేయకుండా స్వచ్ఛ ఆటోలో వేసే విధంగా స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేయాలని అధికారులను ఆదేశించారు. స్లమ్ లెవెల్ ఫెడరేషన్ ప్రతినిధులు వారి వారి సంఘ సభ్యులు స్వచ్ఛ ఆటోకు చేతను అందిస్తున్నారో లేదో పరిశీలన చేయాలని.. అందించకపోతే అసలు వారు ఎందుకు ఆటోలో ఇంటి చెత్తో వేయడం లేదో పరిశీలన చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి చెత్తను గార్బేజ్ పాయింట్ వద్ద గాని, ఇంకొక చోట గాని ఇష్టానుసారంగా వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంక్ లింకేజ్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాన్ని మించి అధికంగా అందించాలన్నారు. ఎస్.హెచ్.జీ నెలవారి సమావేశంలో ప్రభుత్వ పథకాల గురించి చర్చించుకోవాలన్నారు. ఫైనాన్షియల్ విషయాలు కూడా చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. మహిళా ఆర్థిక స్వావలంబనకు బ్యాంక్ లింకేజ్ ఆర్థిక సహాయం అందించాలన్నారు. స్ట్రీట్ వెండర్‌లకు నిర్దేశించిన లక్ష్యం మేరకు రుణాలు అందించాలని వారికి ఐ.డి కార్డులు జారీ చేయాలన్నారు. ఎప్పటికప్పుడు రుణాలు మంజూరు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఓటు హక్కు లేని వారికి ఓటరుగా నమోదు చేయించి ఓటు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ చంద్రా రెడ్డి, పీ.డీ. సౌజన్య, విజయలక్ష్మి, పీ.ఓలు తదితరులు పాల్గొన్నారు.

## దానకిశోర్‌ను కలిసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**నవతెలంగాణ - ఎల్బీనగర్**

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ దానకిశోర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 62 కిలోమీటర్ల మేర నూతన వాటర్ పైప్ లైన్స్ మంజూరైనట్టు తెలిపారు. మరో 19 కిలోమీటర్ల మేర అదనంగా వాటర్ లైన్స్ మంజూరు చేస్తే శివారు ప్రాంతాల్లో ఉన్న అన్ని ఇండ్ల వారికి తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. అలాగే నూతన యూజీడీ లైన్స్ కూడా మంజూరు చేయాలని కోరారు. దానిలో భాగంగా దానకిశోర్ నూతన యూజీడీ లైన్స్ కోసం దాదాపు 16 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. పనులు అతి త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. 19 కిలోమీటర్ల నూతన వాటర్ లైన్స్ కూడా మంజూరు చేస్తామని దానకిశోర్ హామీ ఇచ్చారన్నారు. అంతేకాదు ఎల్బీనగర్ సర్కిల్ వాటర్ వర్క్స్ 10ఏ మేనేజర్ బలరాంరాజు, వారి సిబ్బంది 19 కిలోమీటర్ల మేర నూతన పైప్ లైన్స్ పనుల కోసం టెండర్లు వేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## గణిత శాస్త్రాన్ని ఇష్టంగా నేర్చుకోవాలి



**మ్యాథమెటిషియన్ చంద్రయ్య**

**నవతెలంగాణ - మీర్ పేట్**

గణిత శాస్త్రాన్ని కష్టంతో కాకుండా ఇష్టంతో నేర్చుకోవాలని మ్యాథమెటిషియన్ గణితావధాని చంద్రయ్య అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని సిల్వర్ డ్రాప్, నాగార్జున కాన్సెప్ట్ పాఠశాలల్లో గణిత శాస్త్రాన్ని విద్యార్థులకు సులభమైన పద్ధతిలో ఎలా నేర్చుకోవాలి అనే అంశంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్రం అనగానే విద్యార్థులు భయంతో ఆందోళన చెంది లెక్కలను సరిగా చేయరన్నారు. గణిత శాస్త్రాన్ని ఇష్టంగా అర్థం చేసుకుంటే ఇతర సబ్జెక్ట్స్ కంటే చాలా తొందరగా అర్థమవుతుందని వివరించారు. గణిత శాస్త్రంలోని కొన్ని సూత్రాలను సులభతరంగా ఎలా నేర్చుకోవాలో విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు టి. కిషోర్, వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ హెూంగార్డు హత్య కేసులో 8 మంది అరెస్ట్



**నవతెలంగాణ - సంతోష్ నగర్**

మాజీ హెూంగార్డు హత్య కేసులో 8 మంది నిందితులను ఐఎస్ సదన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుల వివరాలను సౌత్, ఈస్ట్ జోన్ డీసీపీ సీహెచ్.రూపేశ్, అడిషనల్ డీసీపీ జి.మనోహర్, సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్, ఐఎస్ సదన్ ఇన్ స్పెక్టర్ ఎస్.మల్లేష్ వెల్లడించారు. మహ్మద్ అఫ్జల్ కుమారుడు మాజీ హెూంగార్డు మహ్మద్ రిజ్వాన్..సంతోష్ నగర్ భానునగర్‌లో నివాసముంటున్నాడు. అయితే రిజ్వాన్ హకీంపేట్ ఎన్ఎస్ఎఫ్ కాలనీ ప్రాంతానికి చెందిన మహమ్మద్ సలీం వద్ద అవసరాల నిమిత్తం రూ.33లక్షలను అప్పుగా తీసుకున్నాడు. ఆ డబ్బులు రిజ్వాన్ తిరిగి ఇవ్వకపోవడంతో ఈ విషయమై సలీం మల్లేపల్లికి చెందిన తన బావ(ఆటో డీలర్ వ్యాపారి) ఖాజా నయీముద్దీన్, నాంపల్లి లక్ష్మీనగర్ కు చెందిన మేనల్లుడు (రౌడీ షీటర్) ఖాజా ఫరీదుద్దీన్ ఖాద్రీ అలియాస్ చోర్ ఫరీద్ లకు చెప్పాడు. దీంతో వారు ఈ నెల 11న సలీం కారులో మహ్మద్ రిజ్వాన్ ను కిడ్నాప్ చేసి నాంపల్లి బజార్ లోని కార్యాలయంలో ఉంచారు. అక్కడ రిజ్వాన్‌ను కాజా ఫరీదుద్దీన్ ఖాద్రీతో పాటు లక్డికపూల్‌కు చెందిన మహమ్మద్ ఫహాద్ ఖాన్, మల్లేపల్లికి చెందిన డప్పుల హరిప్రసాద్ అలియాస్ బబ్లూ, టౌలిచౌకికి చెందిన గులాం మహమ్మద్ ఖాన్ అలియాస్ షాహీద్, సలాహుద్దీన్ డబ్బులు తిరిగి చెల్లించాలని కొట్టారు. అనంతరం రిజ్వాన్‌ను మహ్మద్ ఫహాద్ ఖాన్‌కు చెందిన నాంపల్లిలోని మొఘల్ మాస్కోట్ అపార్ట్ మెంట్ సెల్లార్‌కు తీసుకెళ్లారు. సలీం ఫోన్ ద్వారా టౌలిచౌకి హకీంపేట కుంటకు చెందిన మహ్మద్ అబ్దుల్ రెహమాన్, మ హ్మద్ అక్బర్ హుస్సేన్‌లను పిలిపించారు.

ఈ నెల 13న మహహ్మద్ నయీముద్దీన్ రిజ్వాన్ తండ్రి అఫ్జల్ కు కాల్ చేసి అప్పు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో అఫ్జల్ ఫోన్ పే ద్వారా రూ.1లక్ష, మరోసారి రూ.1లక్ష రూపాయలను నవీన్ గౌడ్ ఫోన్ కు చేశాడు. మిగతా డబ్బులను తర్వాత చెల్లిస్తానని చెప్పడంతో రిజ్వాన్ ను వదిలేశారు. రిజ్వాన్ గాయాలతో ఉండడంతో అతన్ని ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆసత్రిలో చికిత్స పొందుతూ రిజ్వాన్ ఈ నెల 18న మృతి చెందాడు. రిజ్వాన్ తండ్రి మహ్మ ద్ అఫ్జల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొదలుపెట్టారు. ఈ కేసుకు సంబంధించిన 8 మంది నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి కారు, రెండు ద్విచక్ర వాహనాలు, 8 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు సలాహుద్దీన్ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం దీక్ష




**నవతెలంగాణ - హయత్‌నగర్**

తెలంగాణలో విద్యార్థులకు స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లో శుక్రవారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బూర్గుల ప్రభాకర్ ఈ దీక్షను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 5,771 వేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందన్నారు. వాటిని విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపించడానికి ఎస్ఎఫ్ఐ పూనుకుంటుందని హెచ్చరించారు. ఈ దీక్షలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి గుండె శివకుమార్, అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి వంశీ, సభ్యులు వేణు, సాయి, చంటి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిటీ కళాశాలలో
## అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

**నవతెలంగాణ- ధూల్‌పేట్**

ప్రభుత్వ సిటీ కళాశాల(అటానమస్)లో 2023-24 సంవత్సరానికి గాను బయో టెక్నాలజీ (1), ఆర్థిక శాస్త్ర విభాగంలో (2) తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ ఆచార్య.పి.బాల భాస్కర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు పీజీలో 55 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు ఈ నెల 24న ఉదయం 11 గంటలకు సిటీ కళాశాలలో హాజరు కావాలన్నారు. పీహెచ్‌డీ, యం.ఫిల్, నెట్, స్లెట్ వంటి అదనపు అర్హతలతో పాటు బోధనానుభావం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## 'ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం'



**నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్**

తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకూ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పెద్ద అంబర్ పేట మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఏడు రోజులుగా శాంతియుత సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఈ నెల 25 నుంచి ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5: 30 వరకు నివవధిక సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏండ్లుగా చాలిచాలనీ జీతాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో సోలార్ వెలుగులు



**నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్**

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, కుత్బుల్లాపూర్ గ్రామంలో విర్బాట్ యానిమల్ హెల్త్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ముందుకు వచ్చి గ్రామస్తులకు 25 సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు సర్పంచ్ ముద్దం స్వరూప వీరస్వామి సోలార్ వీధి దీపాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విర్బాట్ కంపెనీ ముందుకొచ్చి గ్రామస్తులకు వీధి దీపాలు అందించడం శుభ పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు.

సోలార్ వీధి దీపాల వలన కొంత మేరకు విద్యుత్ ఆదా చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం గ్రామస్తుల తరఫున కంపెనీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దిలీప్ కుమార్, సిరార్ధోథిక్, అనిల్, కైలాష్, వెంకటేష్, సంతోష్, ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, బీఆర్ఎస్ యువ నాయకులు ముద్దం వెంకటేష్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు విస్తరించిన అడెల్ఫీ విశ్వవిద్యాలయం

- 2023 ఫాల్ సీజన్‌కు విద్యార్థులకు స్వాగతం
- యూనివర్సిటీ హబ్‌తో భాగస్వామ్యం



**నవతెలంగాణ - సిటీబ్యూరో**

అమెరికాలో న్యూయార్క్ నగరానికి చెందిన, 125 ఏండ్లకు పైగా విశేషమైన వారసత్వం గల అడెల్ఫీ విశ్వ విద్యాలయం హైదరాబాద్ నుంచి విద్యార్థులకు నేరుగా ప్రవేశాలు కల్పిస్తున్నట్టు ప్రకటించింది. నగరంలోని ఆదిత్య పార్క్ హెూటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా అడెల్ఫీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అండ్ పబ్లిక్ హెల్త్ డీన్ డాక్టర్ డెబోరా హంట్ మాట్లాడుతూ "మా సంస్థ ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థుల ఉన్నత విద్యకు దిక్సూచిగా ఉంది. హైదరాబాద్‌కు కూడా మా పరిధిని విస్తరించడం చాలా సంతోషంగా ఉంది. మా వైవిధ్యమైన గ్లోబల్ స్టూడెంట్ బాడీ మా ప్రాంగణాన్ని సుసంపన్నం చేస్తుంది. అది మేం అందించే విద్య నాణ్యతను పెంచుతుంది. అమెరికాలో వ్యాపారం, సాంకేతిక ఆవిష్కరణల్లో న్యూయార్క్ నగరం ముందంజలో ఉంది. సమూల మార్పులతో కూడిన విద్యాప్రయాణంలో భాగంగా ఈ డైనమిక్ ఎకనమిక్ హబ్‌లో విద్యార్థులను నిమగ్నం చేయడం మాకు సంతోషంగా ఉంది. మా కోర్సులు విద్యార్థుల అవసరాలను తీర్చేలా రూపొందించాం. అదే సమయంలో మా ప్రపంచ బాధ్యతను అవి నొక్కి చెబుతాయి. ఇప్పుడు, భవిష్యత్‌లో మా విద్యార్థులకు ఉత్తేజకరమైన కెరీర్ అవకాశాలకు తలుపులు తెరిచే అత్యంత డిమాండ్ ఉన్న కోర్సులు అందించాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం" అని తెలిపారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ధర్నా




**నవతెలంగాణ - బడంగ్ పేట్**

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి, జిల్లా నాయకులు ఎరువుల నర్సింహులు మాట్లాడుతూ ఈ నెల 11 నుండి అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మె చేస్తున్నా..రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తక్షణమే మొండి వైఖరి విడనాడి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వ అధికారులు వేధించడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ చర్యలను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి ఎల్లయ్య, కేవీపీఎస్ నాయకులు భీమనపల్లి కనకయ్య, లాట్ల లక్ష్మణ్, గంగా సుకన్య, కుమారి రేణుక, నీలమణి, గౌరీ, సత్తెమ్మ, జానకమ్మ సరిత, కల్పన పాల్గొన్నారు.

## ఘనంగా సునీత రెడ్డి జన్మదిన వేడుకలు



**నవతెలంగాణ - చైతన్యపురి**

మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నియోజకవర్గం బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు కానుగుల బాలుశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో నరేష్ మహరాజ్, వెంకట శివ, రమేష్, హేమంత్, బాలు గౌడ్, అనిల్ పాల్గొన్నారు.



ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయంపై నిలిచిన వర్షపు నీరు..స్లాబ్ దెబ్బతింటుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నిలిచిన వర్షపు నీటిని తొలగించి.. కార్యాలయ బిల్డింగ్‌ను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.
నవతెలంగాణ -ఎల్బీనగర్

## ప్రపంచ పర్యాటక దినోత్సవ పోస్టర్ విడుదల




**నవతెలంగాణ - ధూల్ పేట్**

ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సిటీ కళాశాల కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం ఈ నెల 25 నుండి 27 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మూడు రోజులలో హైదరాబాద్‌లోని కళాశాలల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, రంగోలి, మెహందీ, ఫుడ్ ఫెస్టివల్, జానపద, గిరిజన నృత్యాలు, క్విజ్ తదితర అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. తమ కళాశాల నుండి బీబీఏ టూరిజం, ట్రావెల్ మేనేజ్ మెంట్ కోర్సు అందిస్తున్నామని, గతంలో ఈ డిపార్ట్మెంట్ మూడుసార్లు అవార్డు అందుకుందని గుర్తుచేశారు. పోస్టర్ విడుదల చేసిన వారిలో డాక్టర్.జయ కాగడా, డాక్టర్.రవీంద్ర బాబు, డాక్టర్.జె.నీరజ, మెర్సీ మార్గరెట్, ఇఫతున్నీసా తదితరులు ఉన్నారు.



కాచిగూడలో అడ్డా బాయ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, గణేష్, శ్రీకాంత్, బెన్ని, ఫయాజ్, నవీన్, శ్రీవెన్, మనోజ్, సోను, చింటు, రేవంత్, లక్కీ, బెనర్జీ, రాజ్ మొహల కా రాజా పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
హైదరాబాద్
HMDA
శనివారం | సెప్టెంబర్ 23, 2023 | www.navatelangana.com




గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు కాప్రా చెరువు వద్ద జరుగుతున్న నిమజ్జన ఏర్పాట్లను రాచకొండ పోలీస్ కమిషనర్ డీ.ఎస్ చౌహాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాన్ని సందర్శించి, భక్తులతో మాట్లాడారు. శాంతియుతంగా నిమజ్జనం చేయాలని సూచించారు. నవతెలంగాణ-కాప్రా

# రూ.59కే మెట్రోలో అపరిమిత ప్రయాణం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో రైల్ హాలీ డే సూపర్ సేవర్ రూ.59 ఆఫర్‌ను తిరిగి ప్రారంభించింది. మెట్రో రైల్ ప్రయాణి కులకు మెరుగైన ప్రయాణ అనుభవాన్ని అందించడం కోసం ఈ ఆఫర్‌ను తిరిగి ప్రారంభిస్తున్నట్టు ఎల్అండ్‌టీ మెట్రో రైల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం సూపర్ సేవర్ ఆఫర్ రూ.99కి అందిస్తోన్న విషయం తెలిసిందే. నేటి నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణీకులందరూ లిస్టెడ్ సూపర్ సేవర్ సెలవు దినాలల్లో కేవలం రూ.59తో మెట్రోలో అపరిమితంగా ప్రయాణం చేయవచ్చు. గతంలో మెట్రో ప్రయాణికులు కొనుగోలు చేసిన హాలి డేస్ కార్డుతో ఈ సౌకర్యాలు పొంద వచ్చు. హాలీ డే సూపర్ సేవర్ కార్డులేని వారు రూ.100 చెల్లించి కొత్త హాలిడే కార్డును కొనుగోలు చేయవచ్చు. 2024, మార్చి 31 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని ఎల్అండ్‌టీ మెట్రో తెలిపింది. నగరాన్ని సందర్శించేందుకు వచ్చే టూరిస్టులకు, నగరంలో దూర ప్రాంతాలు ప్రయాణం చేసే వారికి ఈ ఆఫర్ చాలా ఉపయోగపడుతుందని చెప్పింది.

## PUBLIC NOTICE

It is informed to the general public that my client Smt. Abunuri Shirisha W/o. A. Venu Gopal, D/o. Yadagiri has informed that she misplaced Original Regd. Sale Deed (Link) Doc. No.11510/1989, dated: 11-08-1989 at SRO, Hyderabad-East by Sri. Pasula Yadaiah S/o. Late Sathaiah, Rep by his GPA Holder (205/1989) Sri. V. Balachander in favour of Sri. Mohd Younus S/o. Mohd. Ismail of the below mentioned Schedule of Property. If anybody found the above Document same may be intimated / hand over to the below mentioned office. My Client further states that she want to avail loan by mortgaging the schedule mentioned property. If any person has any claim / interest / dispute over the said transaction, the same may be intimated to the undersigned within 7 (seven) days from the date of this publication, failing which, no further claims / objections will be entertained and my clients will proceed with the same.

**SCHEDULE OF PROPERTY**

All that the House No.1-100, Plot No.45 South Part, admeasuring 100 Sq. Yards, (out of 202 Sq. Yards), with R.C.C. Roofing, in Sy. No.601, in Pedda Amberpet Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and Under Pedda Amberpet Municipality and bounded by: **North:** Plot No.45 North Part., **South:** Plot No.44, **East:** Plot No.47 & Neighbours Land, **West:** 20 ft wide Road.

**Sd/- A.L.K. Kumar, Advocate**
H.No.34-14, Rd. No.2, Vivekanandapuram, Sainikpuri P.O., Hyderabad 500 094

## CHANGE OF NAME

I, Narne Kiranmayee , w/o. Venkateshwarlu Narne, Age 46 years, R/o. 3-3-61/A, Flat No: 205, Mounik Enclave, Shanti Nagar, Baghameer Kukatpally, Medchal Malkajgiri Dist, TS 500072,changed my name as **Kiranmai Narne.**

## PUBLIC NOTICE

General Public is hereby informed that my client Jogi Srinivas S/o Jogi Narasimha Rao R/o 11-11-118/103, Vaishnavi Meadows, Indra Nagar Colony, Opposite Venkateshwara Colony, Kothapet, Saroor Ngar, KV Ranga Reddy T.S-500035., It has come to notice that Original Link Sale Deed Page No.2., bearing document number 2887/2009 SRO Hayathnagar, is lost while taking Xerox copies at Hayathnagar, and it is not traceable. The general public has been informed that if they come across the above-mentioned Original Link Sale Deed Page No.2 bearing Document No. 2887/2009, they must hand it over to the undersigned person.

**Sd/- Sunkari Raja Sekhar Reddy**
**Vaarala Ramakrishna, Advocates**
**Off: 14-68 S N Colony, Uppal, Hyderabad-500039, Ph:9515154770**

## IN THE COURT OF THE HON'BLE XI ADDL. JUNIOR CIVIL JUDGE:: AT : SECUNDERABAD O.S.No. 753 OF 2023

**BETWEEN:-**
Sri.P.Umesh Kumar ..... PLAINTIFF
And
1.Sri.P.Shekar and others
2.All Concerned ..... DEFENDANTS

To
All concerned

That the plaintiff have filed the above suit for Declaration – that the Plaintiff is the absolute owner and possessor of suit schedule property of vacant land admeasuring 122.5 Sq.Yds., in Sy.No. 18 (18/A) situated at pedda Thokatta Village, Secunderabad Mandal, hyderabad district being the First Class legal heirs of the Late P.Satyanarayana. The above suit is posted to 06-11-2023. If anybody is having any objection, interest or claim may appear before the Hon'ble Court on **06-11-2023** at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

**//BY ORDER OF THE COURT//**
**L.SHIVA CHARAN,**
**Advocate,**
H.No.1-1-403/A/1, G-3, Sairam Apartment, Gandhinagar, Hyd-80
Mobile:: 9849597344
Counsel for the plaintiff

## PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram Finance Limited, Habsiguda Branch Hyderabad, is dealing with financing business in the course of business **SRI M.P.SHIVA SHANTH S/O LATE SRI M.PEDHULU** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e., **SCHEDULE OF THE PROPERTY**
All that the remaining portion of House Bearing No.3-7-137, (S.C.B.No.5-11-247). (PTI No.PT05E6128605), admeasuring 32.22 Square Yards or 26.93 Square Meters. situated at Kakaguda Village, Secunderabad Cantonment, Hyderabad and bounded by:
**NORTH** : House No.SCB 5-11-246 **SOUTH** : Lane **EAST** : Road **WEST** : Portion of House No.3-7-137, SCB 5-11-228
security for the loan availed by him, If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K NAGA SRI VALLI**
**ADVOCATE**
HIG II Block No.8, Flat no. 5
Baghlingampally, Hyderabad 500044
Email:Nagasrivalli@yahoo.co.in
Mobile: 9395375845

## IN THE COURT OF THE SPECIAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS(MOBILE) FOR TRIAL OF CASES UNDER PCR ACT-CUM-II ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: AT SANGAREDDY.

O.S.NO. 809 OF 2021

Between:-
Bashetty Adithya Kumar. ...Plaintiff
AND
Ashok Agarwal & Others. ..Defendants

**NOTICE**

To,
1) D1 Ashok Agarwal S/o. Not Known to the plaintiff, Aged about 55years, Occ: Business, R/o. H.No.4-5-203, Jubeeli Hills, Hyderabad.
2) D3 Vijay S/o. Not Known to the plaintiff, aged about 45years, Occ: Buisness, R/o. H.No.6-2-10, Miyapur, Hyderabad. Cell No.9000666628.

It is hereby informed to you that my client(Plaintiff) filed suit O.S.No. 809 of 2021 against D1 and D3 on the file of above mentioned court for your appearance.

Hence, you are hereby directed to appear in the above suit before the said court on 25-09-2023 in person or through an Advocate at 10:30AM failing which the case will be decided as Exparte.

**// BY ORDER OF THE COURT //**
**M/s. T.NARSIMULU,**
**T.SAI KIRAN,**
**AMBER SINGH,**
Advocates,
Sangareddy.

## IN THE COURT OF THE HON'BLE VII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD I.A.NO. 321 OF 2023 IN O.S.NO.655 OF 2015

Between :
Smt. Jeelani Begum died per Lrs And others ....Petitioners/Plaintiffs
And
The Telangana N.G.O Co-operative House Building Society Ltd and others ....Respondents/Defendants
To
1. The Telangana N.G.O Co-Operative House Building Society Ltd Having Office At 13 Bachelors Qrts, Jawahar Lal Nehru Road, Mouzamjahi Market, Hyderabad.
2. Sri Mahboob Ali S/o. not known to plaintiff, Aged Major Occ: No, R/o. H.No. 19-2-125/A/1, Indira Nagar, Tadban Hyderabad.

Please take notice that the above named petitioners/plaintiffs has filed a petition to set aside abatement against petitioners No. 3 to 7 and same is posted for your appearance on 05-10-2023 at 10.30 A.M. before the aforementioned court. If you failed to appear, the court will proceed to determine the matter on merits.

**//BY THE ORDER OF THE HON'BLE COURT//**
**MOHD OSMAN SHAHEED**
Advocate, B.Sc,LLM
Office at : YWCA lane, Bogulkunta, Abids, Hyd-1,
Res: 8-13-67/1, Opp. N.P.A. Shivrampally Road, R.C.H.S. Colony, Hyd-52
Cell : 9390033484

## IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-VIII ADDL. METROPOLITAN "MAGISTRATE,R.R.DISTRICT COURTS AT.KUKATPALLY

O.S.No. 274 of 2022
O.S.No. 1952 of 2019

**Between:**
**Canara Bank, Nallagandla Branch R.R.Dist. .... Petitioner/Plaintiff**
And
**Sri Kachoor Bhaskar Respondent/Defendant**

**To:**Sri Kachoor Bhaskar S/o Late K.Sampath Kumar, aged about 35 years, R/o H.No.1-1-652/K/49, Arundathi Nagar, Gandhi Nagar, Musheerabed, Hyderabad-500020 Ph No: 9505299629
Take notice that the above named Petitioner/Plaintiff have instituted the above suit against you for recovery of **Rs.5,18,132/-**together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **04th October, 2023,** at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
**Sd/- N.Venugopala Rao,**
**A.Prashanth Kumar,** Advocates
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, SRL Colony, Kothapet, Hyd.
Cell: 9849264568

## IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD O.S. No. 4680 OF 2023

**Between:**
Sri Rudra Raju Anand and 2 others ...Plaintiff
**AND**
Thasildar All concerned ....Defendants

The General public is hereby informed that my client **Sri Rudra Raju Anand** and 2 others have filed the above suit in **O.S.No.468 of 2023** for Declaration of Legal Heirs. The Hon'ble Court was pleased to order notice to the defendant in the above Suit. They shall appear in person or through counsel before the Hon'ble XIX Junior Civil Judge, City Civil Court, Hyderabad on **04-10-2023 at 10:30 A.M.** failing which the above matter will be decided on merits & any objections received thereafter will not be entertained.

**//BY ORDER OF THE COURT**
**GUDIPATI SRIDEVI**
**ADVOCATE**
Office: # H.NO.11-3-267/102 Madhuranagar Colony, Srinivas Nagar, Hyderabad-61
Cell: 9908600506

## PUBLIC NOTICE

The General public is hereby inlbrined that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Andekar Ganesh, S/o. A.Yadilal,** approached our client for finance and accepted to deposit his title deeds in rcspct of his property i.e. All that the piece and parcel of Plot No.120 South Part, admeasuring 37.5 Sq yards or 31.36 Sq.mtrs, in Survey No.95 part, Situated at Kuntloor Village, Abdullapurmet Mandal, Ranga Reddy District, under Pedda Amberpet Municipality and Bounded as follows:-
NORTH: Plot No.120 North Part
SOUTH : Neighbour's Land
EAST:30' Wide Road
WEST: Plot No.119
towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

**S.SRINIVAS RAO**
**A.SUPRIYA**
**ADVOCATE**
11.No.2-19-79//V10/A. Balaji Enclave ,East Kalyanpur, Uppal, Hyderabad - 500039
Cell : 9948104019

## IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RAJENDRA NAGAR, R.R.DISTRICT, At: RAJENDRA NAGAR. O.S. NO. 442 OF 2023.

Between:
Gangasani Maheshwar Reddy and others ----PLAINTIFFS.
Vs.
1. The Tahsildar, Gandipet Mandal, R.R. District.
2. All Concerned. ----DEFENDANTS.

To,
All Concerned.

Please take Notice that the Petitioners filed the above suit for declaration to declare them as the legal heirs of late Gangasani Padmavathamma. Any person/s having any objection should appear before Hon'ble Court on 17-10-2023 at 10-30 AM sharp with all documentary evidence either in person or through counsel failing which the matter will be decided by the Hon'ble Court.

**(BY ORDER OF THE COURT)**
**M. PENTA REDDY**
**Advocate.**
**COUNSEL FOR THE PETITIONERS**
Plot No.258/p,Prashanth Nagar Colony,Bandlaguda,Jagir Village,Gandipet Mandal,RR.Dist
Ph:9848096495

## IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-VIII ADDL. METROPOLITAN MAGISTRATE,R.R.DISTRICT COURTS AT.KUKATPALLY

O.S.No. 282 of 2022
O.S.No. 1961 of 2019

**Between:**
**Canara Bank, Nallagandla Branch R.R.Dist. .... Petitioner/Plaintiff**
And
**Sri Mirza Rahamath Baig Respondent/Defendant**

**To:**Sri Mirza Rahamath Baig S/o Mirza Mohd Baig, aged about 32 years, Occ: Driver, R/o H.No.4-25-1/2/25/A, Pillar No.243, Chintalmet, Suleman Nagar, Rajendra Nagar, R.R.Dist-500052. Ph No: **9700330263**
Take notice that the above named Petitioner/Plaintiff have instituted the above suit against you for recovery of **Rs.4,95,716/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **04th October, 2023,** at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
**Sd/- N.Venugopala Rao,**
**A.Prashanth Kumar,** Advocates
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, SRL Colony, Kothapet, Hyd.
Cell: 9849264568

## IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-VIII ADDL. METROPOLITAN MAGISTRATE,R.R.DISTRICT COURTS AT.KUKATPALLY

O.S.No. 1103 of 2022
O.S.No. 586 of 2019

**Between:**
**Canara Bank, Nallagandla Branch R.R.Dist. .... Petitioner/Plaintiff**
And
**Sri Mohd Moin Respondent/Defendant**

**To:**
**Sri Mohd Moin** S/o Mohd Rahman, aged about 28 years, Occ: Driver, R/o H.No.4-16-98, Hassan Nagar, Rajendra Nagar,R.R Dist-500052. Ph No: 8801604441.
Take notice that the above named Petitioner/Plaintiff have instituted the above suit against you for recovery of **Rs.3,93,014/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **16th October, 2023,** at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
**Sd/- N.Venugopala Rao,**
**A.Prashanth Kumar,** Advocates
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, SRL Colony, Kothapet, Hyd.
Cell: 9849264568

## IN THE COURT OF HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM XI ADDITIONAL CHIEF JDGE CITI CIVIL COURT AT : HYDERABAD. O.P.NO.2841 OF 2017

**BETWEEN:-**
Kondra Vijaya Lakshmi and Another. ......Petitioner
AND
Goudicherlla Ajay Kumar and Others. ......Respondents.

To,
1. Shaik Asif, S/o.Siraj Imauddin, Occ:Driver, R/o.H.No. 17-1-376/MIGH/47, New Santhoshnagar, Saidabad, Hyderabad ......R4

Please take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case on **6-10-2023 at 10.30 am** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

**(BY ORDER OF COURT)**
**M/s.P.Chandra Mouli,**
**Advocate**
H.No.8-1-58/5, Bangaru Enclave, Karmanghat, Hyderabad

## బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీమతి అబునూరి శిరిష భర్త ఏ.వేణుగోపాల్, తండ్రి యాదగిరి అనువారు దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తికి సంబంధించి శ్రీ మహ్మద్ యూనస్ తండ్రి మహ్మద్ ఇస్మాయిల్ వారిపేరున శ్రీ.పసుల యాదయ్య తండ్రి లేట్ శాంతయ్య, ప్రతినిధియైన అతని జిపిఏ హోల్డర్ (205/1989) శ్రీ వి.బాలచందర్‌చే ఎస్ఆర్ఓ, హైదరాబాద్-ఈస్ట్ వద్ద ఒరిజినల్ రిజిష్టర్డు సేల్ డీడ్ (లింక్) పత్రం నెం.11510/1989, తేది.11.08.1989 తప్పిపోయినదిగా తెలియజేస్తున్నారు. ఒకవేళ పైపేర్కొన్న పత్రం ఎవరికైనాను కనిపిస్తే దానిని దిగువ పేర్కొన్న ఆఫీసులో తెలియజేయాలి/అందజేయాలి. నా క్లయింట్ షెడ్యూల్‌లోపేర్కొన్న ఆస్తిని తనఖాపెట్టి రుణం పొందాలనుకుంటున్నట్టు పేర్కొన్నారు. సదరు లావాదేవీలపైగల ఏదేని క్లెయిం/ ఆసక్తి/ వివాదాలకు కలిగియున్న ఎవరైనా వ్యక్తి, వాటిని ఈ ప్రచురణ తేది నుండి 7 (ఏడు) రోజుల్లోపు క్రింది సంతకందారుని తెలియజేయాలి, విఫలం చెందితే, తదుపరి క్లెయిలు/ అభ్యంతరాలు పరిగణలోకి తీసుకోబడవు మరియు నా క్లయింట్స్ అదే విధంగా కొనసాగుతారు.

ఆస్తి యొక్క షెడ్యూలు:

పెద్ద అంబర్‌పేట్ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా మరియు పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెం.601లో ఆర్.సి.సి.రూఫింగ్‌తో (202 చ.గ.లకుగాను) 100 చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.45 సౌత్ పార్ట్, ఇంటి నెం.1-100 మొత్తం భాగం మరియు సరిహద్దులు:ఉత్తరం: ప్లాట్ నెం.45 నార్త్ పార్ట్, దక్షిణం: ప్లాట్ నెం.44, తూర్పు: ప్లాట్ నెం.47& పొరుగువారి స్థలం, పడమర: 20 అ.వెడల్పు రోడ్డు.

సం/-
ఏ.ఎల్.కె.కుమార్,
అడ్వకేట్
ఇ.నెం.34-14, రోడ్ నెం.2, వివేకానందపురం, సైనిక్‌పురి పి.ఓ., హైదరాబాద్-500094

## IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-VIII ADDL. METROPOLITAN MAGISTRATE,R.R.DISTRICT COURTS AT.KUKATPALLY

O.S.No. 311 of 2022
O.S.No. 2717 of 2019

**Between:**
**Canara Bank, Nallagandla Branch R.R.Dist. .... Petitioner/Plaintiff**
And
**Sri Nenavath Shankar Respondent/Defendant**

**To:**
**Sri Nenavath Shankar** S/o N.Kistya, aged about 31 years, Occ: Driver, R/o H.No.177, NRI Colony, Kismathpur, Rajendranagar, K.V.Ranga Reddy District-500086. Ph No: 8106908437.
Take notice that the above named Petitioner/Plaintiff have instituted the above suit against you for recovery of **Rs.4,04,525/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **04th October, 2023,** at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
**Sd/- N.Venugopala Rao,**
**A.Prashanth Kumar,** Advocates
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, SRL Colony, Kothapet, Hyd.
Cell: 9849264568

## SUMMONS THROUGH PAPER PUBLICATION) IN THE COURT OF THE HONOURABLE PRL. SENIOR CIVIL JUDGE AT MANCHERIAL OS.NO. 11 of 2023

Between:-
Nagineni Rama Devi, ...Plaintiff
/and/
Komuram Deva Rao & others. ....Defendants

TO,
D2) Ravula Hemalatha, W/o. Sravankumar Reddy, Age: 49 yrs, Occ: House wife, R/o. H.No. 3-13-75, Lane No. 4, Madura Nagar, Ramanthapur, Hyderabad.

Whereas the plaintiff has filed original Suit for permanent injunction against you and others and the said case is posted on 16-10-2023 for your appearance and answer.

Therefore you are hereby directed to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the original suit or who shall be accompanied by some person able to answer all such questions on **16-10-2023 at 10:30** AM to answer the claim of the plaintiff and you are hereby directed to produce on that day all the documents upon which you intended to relay in support of your defense.

Take notice that, in default of appearance on the day above mentioned, the case will be heard and determined in your absence.

Given under my hand the seal of the court,

This day 13 day of September, 2023 at Mancherial.

// BY THE ORDER OF THE COURT//
G.RAJESH GOUD,
ADVOCATE,
MANCHERIAL.
CELL NO. 9849754755.

## IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE:: MEDCHAL-MALKAJGIRI DIST COURT:: AT:: KUKATPALLY O.S.NO. 04 OF 2023

**BETWEEN:-**
Smt.Nallola Bhagyamma and others ...... Plaintiffs
And
Sri.Nallola Laxman and others .... Defendants

To,
D8 Sri.D.S.Veeranna S/o Sri.D.S. Komerelli, H.No.1-9-485/16/4, Plot No.88, Lalitha Nagar Colony, Near Ramnagar Gundu, Hyderabad-44.
D12 Sri.P.V.Narsing Rao S/o Late P. Veeraiah, H.No. 5-1098, Plot No.26 Road No.4, Mangapuram Colony, Old Alwal, Secunderabad.
D19 Sri.Kiriti S/o Late P.V. Prasad Rao, H.No.1-24-441/1/TI, Kiran Villa Apartment, Maruthi Nagar, Lothukunta, Secunderabad-15
D21 Sri.M.Sudheer Rao S/o Late Hanmantha Rao, H.No. 2-2-1108/2/2, Tilaknagar, New Nallakunta, Hyderabad-44.

Where as Smt. Nallola Bhagyamma and others, the Paintiffs have instituted a suit in O.S.No. 4 of 2023 for partition and separate possession of 1/2 share of the Plaintiff in the suit schedule property. You are avoiding to receive the suit summons. Inspite of summons sent to you through Court and registered Post, the same were returned un served. Hence, you are here by informed that the above suit stands posted to 10.11.2023 for your appearance and to file your objections by way of filing Written Statement. In case you fail to attend before the above Court on **10.11.2023** at 10.30 A.M. you will be set exparte and the matter will be decided ex-parte.

**// By Order Of the Court //**
**M/s.L.SHIVA CHARAN,**
**Advocate**
H.No.1-1-403/A/1, G-3, Sairam Apartment Gandhinagar, Hyderabad
Mobile No. 9849597344

## IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-VIII ADDL. METROPOLITAN MAGISTRATE,R.R.DISTRICT COURTS AT.KUKATPALLY

O.S.No. 917 of 2022
O.S.No. 377 of 2022

**Between:**
**Canara Bank, Nallagandla Branch R.R.Dist. .... Petitioner/Plaintiff**
And
**Surendra Reddy Moghili Respondent/Defendant**

**To:**
**Sri Surendra Reddy Moghili S/o** Bal Reddy, aged about 34 years, Occ: Driver, R/o Plot No.50, Gangi Reddy Venture, Turkyamzal, Hayathnagar, R.R Dist-501510. Ph No: 9642394933.
Take notice that the above named Petitioner/Plaintiff have instituted the above suit against you for recovery of **Rs.4,27,338/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **04th October, 2023,** at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
**Sd/- N.Venugopala Rao,**
**A.Prashanth Kumar,** Advocates
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, SRL Colony, Kothapet, Hyd.
Cell: 9849264568

## IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL DISTRICT JUDGE AT WARANGAL M.V.O.P. NO. 505 OF 2020

Between :
Smt. Jannu Uma Maheshwari and another ...Petitioners
And
Banoth Dhevi and others ...Respondents

**NOTICE**

To,
Surakanth Satti Reddy, S/o. Penta Reddy, Aged: 45 Years, Occu: Owner of the Crime Vehicle, R/o. H. No. 4-158/19 RTC Colony, Changicherla, Secunderabad,

Take notice that the above M.V.O.P is posted for your appearance. Therefore you are hereby informed to attend before the Hon'ble Court on 03.10.2023 at 10.30 a.m. personally or through an Advocate failing which the matter will be decided exparte.

Hence this notice.

**ALLAM SRIDHAR**
**ADVOCATE**
**H.No.2-5-531/3, I Floor, Road No.4, Sri Ganesh Residency, Venkateshwara Colony, Behind District Court Complex, Subedari, Hanamkonda, Warangal**

## PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Varkal Swathi, D/o. Varkal Sudarshan**, approached our client for finance and accepted to deposit her title deeds in respct of her property i.e. All that the piece and parcel of Plot No.220 Northern Part, in Survey No.76 and 77 part, admeasuring 100 Sq.yards or 83.6 Sq.mtrs, Situated at Block No.2, Old Village, Cherlapally, under G.H.M.C., Kapra circle, Kapra Mandal, Medchal Malkajgiri District and Bounded as follows:-
NORTH: 20' Wide Road
SOUTH : Plot No.220 Southern Part
EAST : Plot No.221 Western Part
WEST : 30' Wide Road
towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

**S.SRINIVAS RAO**
**A.SUPRIYA**
**ADVOCATE**
11.No.2-19-79//V10/A. Balaji Enclave ,East Kalyanpur, Uppal, Hyderabad - 500039
Cell : 9948104019

## CHANGE OF NAME

I,మహమ్మద్ అబ్దుల్ జోహెబ్, న్యూ నేమ్: మహమ్మద్ అబ్దుల్ జోహెబ్ ఖాలిద్, తండ్రి: మహమ్మద్ అబ్దుల్ ఖాలిద్ మదర్: శిరీన్ సుమయ్య, ఇంటినెంబర్: 11-4-656 /1 ఫ్లాట్ నెంబర్ 402, బ్లాక్-ఏ, బృందావన్ అపార్టు మెంట్, లక్డీకాపూల్, హైదరాబాద్-50004.
న్యూనేమ్: మహమ్మద్ అబ్దుల్ జోహెబ్ ఖాలిద్.

## IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL;CUM SECOND ADDL.DIST.JUDGE;KURNOOL AT ADONI M.V.O.P.No.23 OF 2022

తుగ్గలి.సుజాత వగైరా అర్జీదారులు
(ఎదురి)
కుంచేటి.నగేష్ వగైరా రెస్పాండెంట్లు
"3"వ రెస్పాండెంటుకు నోటీసులు
3. T.Vishnu,S/o Not Known,Hindu, major,R/o yellamma Banda,KPHB colony.Hyderabad(Driver)

పై నంబరు**M.V.O.P**లో తుగ్గలి.నాగేంద్ర @ నాగన్న 09-11-2021వ తేదిన రోడ్డు ప్రమాదములో చనిపోయినందున అతనికి నష్టపరిహారము రూ20,00,000/-లు ఇందు పైన ప్రమాదము జరిగిన రోజు నుండి 18% ప్రకారము వడ్డీతో,మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని అర్జీదాఖలు చేసినంది.ఇందులో"3"వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 19-10-2023వ తేదీ పగలు 10;30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకోనవలెను.లేని యెడల నీపరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
**E.** శ్రీనివాస రెడ్డి
అర్జీదారు పరం అడ్వకేటు,పత్తికొండ
**Cell :8096613530**

## IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-VIII ADDL. METROPOLITAN MAGISTRATE,R.R.DISTRICT COURTS AT.KUKATPALLY

O.S.No. 1143 of 2022
O.S.No. 2740 of 2019

**Between:**
**Canara Bank, Nallagandla Branch R.R.Dist. .... Petitioner/Plaintiff**
And
**Sri Katravath Ravi Respondent/Defendant**

**To:Sri Katravath Ravi** S/o K.Darsu, aged about 30 years, Occ: Driver, R/o H.No.10-5-385/1/1/D, Masab Tank, Syed Nagar, Asif Nagar, Hyderabad-500028. Ph No: 9959404167.
Take notice that the above named Petitioner/Plaintiff have instituted the above suit against you for recovery of **Rs.4,87,401/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **04th October, 2023,** at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
**Sd/- N.Venugopala Rao,**
**A.Prashanth Kumar,** Advocates
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, SRL Colony, Kothapet, Hyd
Cell: 9849264568

## IN THE COURT OF THE Xth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD. O.S. No. 4508 of 2023

Between:
1.Geeta Krishna PrasadW/o. Srinivasa Krishna Prasad,D/o. late B.S.Shantha,and Another ....Plaintiffs
AND
1. The Mandal Revenue Officer, and another .....Defendants.

**NOTICE**

To
To whom so ever it may concern.

The general public is hereby informed that the above named plaintiffs filed the above suit for declaration of legal heirs of Late Smt. B.S. Shantha, expired on 11-05-2021, and the suit is posted to 21-11-2023 for appearance of objectors. If anybody any objection in the above case make it convenient to appear before the above Hon'ble court at 10.30AM on 21-11-2023, either in person or through an Advocate duly instructed by you. If you fail to appear before the Hon'ble court on 21-11-2023, the matter will be decided on merits in your absence.

**//BY ORDER OF THE COURT//**
**G. NAGABHUSHANA REDDY**
**Advocate**
'Sree Nilayam', H.No.16-2-738/7A, Fern Hills, Asmangadh, Behind TV Tower, Malakpet, Hyderabad-500036.
Cell No.9948993499.

## IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL;CUM SECOND ADDL.DIST.JUDGE;KURNOOL AT ADONI M.V.O.P.No.24 OF 2022

ఎరుకలి నరసన్న అర్జీదారు
(ఎదురి)
**M.A.** సతీషా @ **M.A.** సతీష్ కుమార్ వగైరా రెస్పాండెంట్లు
"2"వ రెస్పాండెంటుకు నోటీసులు
2.Bajaj Allan = Genaral Insurance co.ltd Rep-by its claims manager,4 th floor.Ne plaza Beside BMW sho w room Erramanzil circle.Hydera bad.

పై నంబరు**M.V.O.P** లో అర్జీదారు అయిన ఎరుకలి నరసన్న రోడ్డు ప్రమాదములో గాయపడినందున అతనికి నష్టపరిహారము రూ10,00,000/-లు అర్జీదాఖలు చేసిన తేది నుండి 18% ప్రకారము వడ్డీతో,మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదాఖలు చేసినాడు.ఇందులో"2"వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 02-11-2023వ తేదీ పగలు 10;30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకోనవలెను.లేని యెడల నీపరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
**E.** శ్రీనివాస రెడ్డి
అర్జీదారు పరం అడ్వకేటు,పత్తికొండ
**Cell :8096613530**

## PUBLIC NOTICE

The general public are hereby informed that **Smt. G. Sunitha W/o G. Ramana Murthy**, has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing her title deed (s) Registered Sale Deed vide Doct.No. 16133 of 2023, Dated:12-09-2023 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to **Smt. G. Sunitha W/o G. Ramana Murthy**, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter.

Hence the notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Flat bearing No. 2020, in second floor in "NARAYANA COMPLEX / NILAYAM", having plinth area of 1420.00Sq.Ft (including common areas & Car parking) with undivided share of Land area admeasuring 30.00Sq.Yds (out of 603.33Sq.Yds) constructed on plot No.38 & 44, in Sy.No.648, situated at Main Road, Uppal Village, GHMC Uppal Circlr, Uppal Mandal, Medchal-Malkajgiri District, Telangana State, and Bounded as follows:

Boundaries of entire plot:
**NORTH** : Pankaj Chemicals **SOUTH** : 30' Wide Road **EAST** : Plot No.33 **WEST** : 150' Wide Road
Boundaries of Flat.202, in 2nd Floor **NORTH** : Plot No.201 **SOUTH** : Plot No. 203 **EAST** : Open to Sky **WEST** : Staircase, Lift & Corridor

**For NomosVistas, The Lawyers,**
**Govardhan Venu,**
**Advocate & CEO**
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

## IN THE COURT OF THE PRINCIPAL RENT CONTROLLER. At. SECUNDERABAD. R C C No. 10 of 2023

BETWEEN:
Sri M. Vasanth Kumar ...Petitioner
And
M/S. V.S.S. Associates Proprietary concern, rep by its Proprietor Sri N. Mohan ...Respondent
TO
M/S. V.S.S. Associates Proprietary concern, rep by its Proprietor Sri N. Mohan, S/O. Late D. Narsimha,Aged about 72 years, Occ: Business, R/O. B-201, 5H Avenue, Sainikpuri, Secunderabad and also he residing Baslica Santhome Charch,Marina Beach Road, Chennai and also Bungalow Bearing No.222, WestMarred Pally,Secunderabad-500026.

Please take notice that the above named Petitioner have filed the above petition against the Respondents herein to deposit the arrears of monthly rent for the month of April, 2023 to till today and further to deposit all the future monthly rents as and when fall due at the rate of Rs.500/- per month in respect of the petition schedule property i.e., All that the Shop bearing No.7/A, Known as St.. JOHNS'S LODGE, 434 EC (Masonic Temple), admeasuring 166.66 Sq Yds with built up area 1500 Sft, in Sy No.419, Situated at Door No.222, West Marredpally,Secunderabad Cantonment, Secunderabad-500026, bounded by: North by : Neighbor's Shop,South by : Megh Sports, East by : St'Johns land, West by : Shop No.7 and same is posted to 04-10-2023 for your appearance either in person or through your counsel at 10-30 AM in the above Hon'ble court, if you fail to appear either in person or through your counsel on the above said date and time, the court will pass orders against you in your absence.

**"By the court order"**
**Sd/-**
**SRI G.BALESH**
**Advocate,**
Office at: Flat No.201, H.NO.10-3-40/C, Maruthi Apartment, East Marredpally, Secunderabad-500 026.
Ph: 98489 92415
Counsel for Petitioner

## IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD. O.S. No. 3979 OF 2023.

**BETWEEN:-**
**1. Mr. AJIT KUMAR DUGAR,** S/o.Late Nawratanmal Dugar, Age: 42 years, Occ: Business, R/o.H.No.3-6-307/A & B, Flat No. 205, Legend Premier, Hyderguda Main Road. Hyderguda, Himayatnagar, Hyderabad-500029.
**2. Mrs. NAMRATA SETHIA,** W/o. Vivek Sethia, D/o. Late nawratanmal Dugar, Age: 40 years, Occ: Housewife, R/o. H.No. 801, S-21, Western Heights, Shyam Nagar, Jaipur, Rajashthan - 302019. .....PLAINTIFFS
**AND**
**1. THE TAHSILDAR,** Himayatnagar Mandal, Hyderabad.
**2. ALL CONCERNED** .....DEFENDANTS

**NOTICE**

Please take notice that, the plaintiffs have filed a suit against the defendants for declaration declaring the plaintiffs as Legal Heirs and Successors of deceased Late Mr. Nawratanmal Dugar and consequently declare the plaintiffs as the owners of the Suit Schedule Property to the extent of 1/3rd share of their father Late Mr.Nawratanmal Dugar and the same is posted on 04.10.2023 for appearance of the defendant No. 2. The Defendant No. 2 should be present either by themselves or through their counsel on the above said date, failing which the Defendant No. 2 will be set exparte and appropriate orders will be passed.

**SCHEDULE OF PROPERTY**

All that Semi-Finished Flat in Second Floor bearing Flat No. 205 forming part of premises bearing No. 3-6-307/ A & B, admeasuring 1849 Sq. Fts, together with undivided share of land admeasuring 8 Sq. Yards our of total extent of land area admeasuring 2809 Sq. Yards, situated at Hyderguda, Hyderabad, and bounded by: **NORTH:** Flat No. 206. **SOUTH:** Flat no. 204, **EAST:** Corridor. **WEST:** Open to Sky.

**//BY ORDER OF THE COURT//**
**K.ANOOP KUMAR**
**BHAGWANDASJHWAR**
**P.SURYA PRAKASH**
**ABHIJAY JHAWAR**
**ADVOCATES**
**COUNSEL FOR PLAINTIFFS**
Office at: 3-6-313, Basheerabagh, Hyderabad-29
Cell:9849190227

# పలు చోట్ల గణనాథుడికి ప్రత్యేక పూజలు



**నవతెలంగాణ -వనస్థలిపురం**

గణనాథుడి నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్టు రాచకొండ డీసీపీ సాయి శ్రీ తెలిపారు. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్సురాబాద్ చెరువును వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి నేతృత్వంలో రాచకొండ డీసీపీ సాయిశ్రీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ నిమజ్జనానికి తరలివస్తున్న గణనాథులకు అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ నిర్వాహకులకు సూచించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులను కోరారు. వారివెంట ఎస్ఐ మాధవరెడ్డి, కానిస్టేబుల్స్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**నాగోల్ :**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని హైదరాబాదులోని కాచిగూడ ఆర్యవైశ్య హాస్టల్లో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహాన్ని శక్రవారం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త దర్శించుకున్నారు. తర్వాత స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట అధ్యక్షుడు వెంపటి మధు, జనరల్ సెక్రెటరీ ఉప్పల రాజేశ్వర్, ట్రెజరర్ రవి, ఐవీఎఫ్ రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు నరేష్ గుప్తా ఉన్నారు.

**అబ్దుల్లాపూర్ మెట్ :**



పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్, రత్న కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక యువ నాయకులు పి. మహేష్ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల నిర్వాహకులు ఉపేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సైదులు, కృష్ణ, లక్ష్మణ్ చారి, అంజయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**నాగోల్ :**

నాగోల్ డివిజన్, సాయి నగర్, జైపురి కాలనీ, డబుల్ బెడ్‌రూమ్ ల దగ్గర మన్సూరాబాద్‌లలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథులను శుక్రవారం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి



సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త దర్శించుకున్నారు. ఆయన వెంట శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శోభన్ బాబు, సుధాకర్, శంకర్, నర్సింహా, దన్‌రాజ్, చందు, మల్లేష్, సుధాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**చైతన్యపురి :**



ఆర్కేపురం డివిజన్ చిత్రా లేఔట్ కాలనీలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు గణేష్ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. తర్వాత మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

**సంతోష్ నగర్/ ధూల్‌పేట్ :**



వినాయక చవితి పండుగ సందర్భంగా ఫలక్ నూమ జంగంమెట్ డివిజన్‌లో మండపాల నిర్వాహకులకు శుక్రవారం ఫలక్‌నూమ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర జాతీయ జెండా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, రవీంద్ర నాయక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణా నాయక్, రవి, శంకర్, శ్రీను, నరేందర్, మహేందర్, అర్జున్, మహేష్ పాల్గొన్నారు.

**బడంగ్ పేట్ :**



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్ గూడ శ్రీహిల్స్ కాలనీలో గణేషుని మండపం వద్ద టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, ఐలమని, మీర్ పేట్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, సంధ్య పాల్గొన్నారు.

**ధూల్ పేట్ :**



అబిడ్స్‌లోని అహుజా ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహం ఎదుట సమర్పించిన చప్పన్ భోగ్..

**సంతోష్ నగర్ :**



మలక్‌పేట్ నియోజకవర్గ ఓల్డ్ మలక్‌పేట్ శ్రీ పోచమ్మ దేవాలయం చౌరస్తాలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని శుక్రవారం మలక్ పేట్ ఏసీపీ శ్యాంసుందర్, చాదర్‌ఘూట్ సీఐ ప్రకాష్ రెడ్డిలు సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకులు రాజేష్ చారి, కావలి రాజు, పోచమ్మ దేవాలయం ప్రతినిధి కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంతోష్ నగర్ లో..



సంతోష్ నగర్ లో..



6 నెలల బాబుతో అంగన్‌వాడీ సమ్మెలో పాల్గొన్న ఆయమ్మ..
నవతెలంగాణ-సిటీబ్యూరో

'మహిళలు ఓటింగ్‌లో పాల్గొనే విధంగా

## స్వచ్ఛంద సంస్థలు ప్రధాన భూమిక పోషించాలి'




**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ఓటరు నమోదు, ఓటింగ్‌లో అన్నివర్గాల మహిళలు పాల్గొనే విధంగా స్వచ్ఛంద సంస్థలు ప్రధాన భూమిక పోషించాలని అడిషనల్ కమిషనర్ ఎలక్షన్ శంకరయ్య కోరారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వర్‌హాల్‌లో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాల స్వీప్ నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో శంకరయ్య మాట్లాడుతూ అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఓటింగ్‌లో పాల్గొనాలన్నారు. ఈ మూడు జిల్లాలో ఓటింగ్ శాతం తక్కువగా ఉందని, ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఆర్.డబ్లు.ఏలతో పాటు అన్ని స్వచ్ఛంధ సంస్థలను భాగస్వామ్యం కావాలన్నారు. ఓటు ఉన్న వారు ఓటింగ్‌లో పాల్గొనడం ముఖ్యమన్నారు. ఈ సమావేశంలో యూ.సీ.డీ. అడిషనల్ కమిషనర్ చంద్రాకాంత్ రెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ హైదరాబాద్ స్వీప్ అధికారులు ప్రభాకర్, పద్మజ రాణి, అబ్దుల్ వాకీల్. జే.సీ మంగతాయారు, పీ.డీ. విజయలక్ష్మి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ఏసీపీ జీ.శంకర్‌రాజు**



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరమని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఏసీపీ జీ.శంకర్ రాజు తెలిపారు. శుక్రవారం విద్యానగర్‌లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం 'రోడ్డు భద్రత- ట్రాఫిక్' అనే అంశంపై కళాశాల ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏసీపీ జీ.శంకర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ 'రోడ్డు భద్రత- ట్రాఫిక్'పై వివరించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కాలేజీ విద్యార్థులకు రాంగ్ రూట్లో వెళ్లడం, సెల్ ఫోన్ డ్రైవింగ్,స్టాప్ లైన్, ట్రిబల్ రైడింగ్,పాదచారులు జీబ్రా క్రాసింగ్ వద్ద వెళ్ళునపుడు వాహనాదారులు వాహనాలు ఆపడం, ట్రాఫిక్ పోలీసులు రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణ చేసే పద్ధతులు మొదలైన వాటిని గురించి వివరించారు. యువత అతివేగంతో వాహనాలు నడిపించడంతో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఈ క్రమంలో అమాయకులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు. ఇరువురికి ఆరోగ్య ప్రాణ,ఆస్థి నష్టాలు సంభవిస్తున్నాయన్నారు. నల్లకుంట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి.నాగరాజు మాట్లాడుతూ 'వేగం కన్నా ప్రాణం మిన్న' అని అన్నారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహారించాలన్నారు. నాగమల్లు పాటలు పాడుతూ, ట్రాఫిక్ అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తరువాతనే వాహనాలు నడపాలన్నారు. వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుకన్య, ఎన్.ఎస్.ఎస్. ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె.చిన్నబాబు వ్యాఖ్యాతగా వ్యవహరించగా, అధ్యాపకులు డా.మల్లీశ్వరి, బి.విజయ నిర్మల, ఎల్.విష్ణుప్రియ, డా.బి.సుచిత్రాసింగ్, ఎస్.రవి ప్రసాద్, ఇ.నర్సింగ రావు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లతో పాటు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ' పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి'



**నవతెలంగాణ- హయత్ నగర్**

భూగర్భ డ్రైనేజీ ట్రంక్ లైన్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పాత రోడ్‌లో చేపట్టిన ట్రంక్ లైన్ పనులను శుక్రవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నిలకడగా జరగడంతో ప్రజలు, పరిసర కాలనీ వసూలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీలైనంత త్వరగా ట్రంక్ లైన్ మరమ్మతులు పూర్తయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ పరిశీలనలో జలమండలి అధికారులు మేనేజర్ రాజు, బీజేపీ నాయకులు గంగని శ్రీను, ఎర్రవెలి సత్యనారాయణ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ షెడ్ నిర్మాణ పనులు ప్రారంభం



**నవతెలంగాణ - సంతోష్ నగర్**

ఎస్ఎన్‌రెడ్డి నగర్ కాలనీలో దేవాలయ షెడ్ నిర్మాణ పనులకు శుక్రవారం ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, గుడి కమిటీ సభ్యులు సరస్వతి, మురళీధర్, ప్రదీప్ కుమార్, ఉదయ్ కుమార్, కాలనీ కమిటీ సభ్యులు కృష్ణారావు, ఆనంద్, కిరణ్, శ్రీనివాస్, జగన్ రెడ్డి పాల్గొన్నారు.

## నల్ల రఘుమారెడ్డికి సన్మానం



**నవతెలంగాణ- సంతోష్ నగర్**

చంపాపేట డివిజన్ పరిధిలోని నల్ల, ఎర్ర పోచమ్మ ఆలయ కమిటీ వారు మండ సత్యనారాయణ రెడ్డి, దాసరి కృష్ణ రెడ్డిల ఆధ్వర్యంలో నూతన కర్మన్‌ఘాట్ ఆలయ కమిటీ సభ్యులు, అధ్యక్షులు, చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, డైరెక్టర్ గూడూరు మధుసూదన్ రెడ్డిలను శుక్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంజి రెడ్డి, చెర్ర తిరుమలేశ్, యాదగిరి, శైలజ, సురేష్ గౌడ్, మధు సాగర్, కిరణ్ గుప్తా, సురేందర్ రెడ్డి, ఆనంద్ కుమార్ గౌడ్, సమ శ్రీకాంత్ రెడ్డి, మడ్డి పుర్షోత్తం రెడ్డి, జంగయ్య శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనిల్, గూడూరు గౌతం రెడ్డి పాల్గొన్నారు

## గుర్రంగూడలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం

**నవతెలంగాణ- బడంగ్ పేట్**

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గుర్రంగూడలో బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ దడిగ శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 6,7,26 డివిజన్లలో ఇంటింటికీ తిరిగి మట్టిని సేకరించినట్టు తెలిపారు. జక్కిడి మధుసూదన్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, జక్కిడి జంగారెడ్డి పాల్గొన్నారు.

# 'డబ్బు ఉన్నోళ్ళకే డబుల్ ఇండ్లా.. పేదలు కనిపించడం లేదా దొరా'




**కొలన్ హన్మంత్ రెడ్డి**

**నవతెలంగాణ- కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకర్గం, సూరారం 129 డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నయన్నారు. ఒక సమావేశంలో జగద్గిరిగుట్ట 126 డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కౌసల్య, అదే డివిజన్‌లోని బీజేపీకి చెందిన సునీత అనే మహిళకు మొదటి విడతలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామని చెప్పుకోవడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. రాజకీయ లబ్ది కోసం ఇతర పార్టీలకు చెందిన ఒక్కో మహిళకు ఇండ్లు ఇచ్చి.. నియోజకవర్గంలోని పేదలందరికి ఇచ్చినట్లు చెప్పడం ఎంత వరకు సబబో వారికే తెలియాలి అని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పేదల పరిస్థితి ఏంటి..? అనే విషయంపై మాత్రం మాట్లాడటం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మందిని నిరాశకు గురిచేస్తూ.. నగరంలో ఒకరిద్దరికి ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించే మాట్లాడుతున్నారంటేనే.. అది వారి వైఫల్యానికి నిదర్శనం అన్నారు. తెలంగాణలోని పేద ప్రజలు అందరికీ డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చి.. అప్పుడు చెప్పండి కానీ.. ఎవరో ఒకరికి ఇచ్చి.. అది మా ప్రభుత్వ ఘనత అని చెప్పుకోవడం బీఆర్ఎస్ పార్టీకి, నేతల దౌర్భాగ్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, డాక్టర్ అవిజె జేమ్స్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మాజీ వార్డ్ మెంబెర్ గణేష్, మాజీ కౌన్సిలర్ వరమ్మ, నరేందర్ రెడ్డి, మైనారిటీ సెల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదర్‌నగర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా

**కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**

**నవతెలంగాణ-కేపీహెచ్‌బీ**

హైదర్ నగర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని కిందికుంట చెరువు వద్ద పార్కు లో నూతనంగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లు (వీధి దీపాలను) కార్పొరేటర్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ కిందికుంట చెరువు వద్ద పార్కు లో వీధి దీపాలను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమన్నారు. వీధి దీపాల ఏర్పాటు ద్వారా పార్కులో వాకింగ్ చేసే వారికీ, రోడ్డు పై వెళ్లే వాహనాలకు చీకటి సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా విధి దీపాలు దోహదపడతాయన్నారు. కిందికుంట పార్క్ కీ కొత్త శోభ వచ్చిందని, విధి దీపాల వెలుగులు, ప్రకాశవంతమైన కాంతులు విరాజిల్లుతూ పార్క్ కొత్త శోభను సంతరించుకుందన్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేయడం వలన రాత్రి సమయంలో వాహన దారులకు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా తోడ్పడుతాయన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల



కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, కాలనీ వాసులు సుబ్బా రాయుడు, సాయి బాబు, రాము, రాజేశ్వర్ రావు, సీతారాం, రాజు సాగర్, సత్తార్, శ్రీనివాస్, తమ్మ రావు, సుదర్శన్, కేవీ రావు, శివ, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి'



కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం 129 డివిజన్ పరిధిలోని న్యూ శివాలయ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్‌తో కలిసి సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం మండప నిర్వహకులు కార్పొరేటర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో శివ వారి మిత్రబృందం ఏర్పాటు చేసిన వినాయక మండపానికి ముఖ్యఅతిథిగా స్థానిక డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ప్రత్యేక పూజ, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి సీనియర్ నాయకులు ఫిరోజ్ గారు, తాటి రవికుమార్ గారు, జమీల్ గారు, దశరథ్ గారు తదితరులు పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 131 కుత్బుల్లాపూర్ డివిజన్ సుదర్శన్ రెడ్డి నగర్, డీ నగర్, గణేష్ నగర్,132 జీడిమెట్ల డివిజన్ మీనాక్షి ఎస్టేట్‌లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల, మతాలకు ఆతీతంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, భక్తులు పాల్గొన్నారు.



**కూకట్‌పల్లి:** కూకట్‌పల్లిలోని బజరంగ్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, విఘ్నేశ్వర మండపాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు సందర్శించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, బీజేపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.





# వినాయక నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి



**కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్**

**నవతెలంగాణ-నేరేడ్‌మెట్**

వినాయక చవితి పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మండ పాలలో నవరాత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని శాంతి యుతంగా జరుపుకోవా లని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ సూచించారు. శుక్రవారం ఆమె డివిజన్ పరిధి లోని సాయి నగర్, బృందావన్ కాలనీలలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథుడి ప్రత్యేక పూజలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఆయా మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సన్నీ, సుదర్శన్, బుద్దారెడ్డి ,

# అక్కినేని జీవితం ఆదర్శప్రాయం



**నవతెలంగాణ-కల్చరల్**

సినీ కళాకారులకే కాక యువతకు అక్కినేని జీవితం ఆదర్శ ప్రాయమని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వీ.రమణ అన్నారు. శారీరకంగా ఎన్ని లోపాలు ఉన్నా స్వీయ లోపంబు లెరుగుట పెద్ద విద్య అని తెలుసుకొని ఎదిగిన మహా వ్యక్తి అక్కినేని అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై జీ.వీ.అర్.కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అక్కినేని నాగేశ్వర రావు శత జయంతి సందర్భంగా వివిధ రంగ ప్రముఖులకు నగదు పురస్కార ప్రధాన సభ జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ రమణ పాల్గొని సాంస్కృతిక రంగం నుంచి ధర్మారావు, సినీ రంగం నుంచి సుబ్బరాయ శర్మ, రంగస్థలం నుంచి జ్యోతిరాజ్ భీసెట్టి, నాట్య రంగం నుంచి వనజా ఉదయ్, సంగీత రంగం నుంచి డాక్టర్ అర్.శ్రీకాంత్‌లను సత్కరించి మాట్లాడారు. అక్కినేని జీవించినంత కాలం నటిస్తూనే ఉన్నారని ప్రపంచ సినీ చరిత్రలో అరుదైన నటుడు అన్నారు. కళా పోషకుడు చిల్ల రాజశేఖర రెడ్డి అధ్యక్షత వహించిన సభలో లంక లక్ష్మీనారాయణ,రామరాజు శ్రీనివాస రావు గిడుగు కాంతి కష్ణ తదితరులు

# దేవుడు చేసిన బొమ్మ ఊహా జనిత నాటకం



**నవతెలంగాణ-కల్చరల్**

ఇంగ్లీష్ సినిమాల్లో భవిష్యత్‌లో జరుగబోయే మార్పులను సాంకేతిక పరిజ్ఞానంతో చిత్రించటం సాధారణం. తెలుగు సినిమాల్లో ఇవి అంతగా లేకున్నా నాటక రంగంలో తొలి ప్రయోగంగా దేవుడు చేసిన బొమ్మ ఊహా జనితంగా రూపొందించారు. రవీంద్ర భారతి ప్రధాన వేదికపై ప్రతి నెలా టిక్కెట్ పై నాటకం నినాదంతో నాటకాలు ప్రదర్శిస్తున్న నాటక అభివృద్ధి సంస్థ రస రంజని నిర్వహణలో శ్రీశైల మూర్తి రచించిన దేవుడు చేసిన బొమ్మ నాటకం మోహన్ సేనాపతి దర్శకత్వంలో శిక్షణ శిబిరం నటులచే ప్రదర్శించారు.నూరేండ్ల తరువాత జరిగే మార్పులను ఊహతో రూపొందించారు.ఈ నాటకం గతంలో పలు అవార్డ్స్ అందుకున్నది. ఈ నాటకానికి సంగీతం ప్రాధాన్యం కాగా నాగరాజుసురభి సంగీతాన్ని అందించారు.

# హెచ్చరింపులతో సరి

## బిజెపి ఎంపి రమేష్ బిధూరిపై చర్యలు తీసుకోని స్పీకర్

న్యూఢిల్లీ : ముస్లింలను లక్ష్యంగా చేసుకుని బిఎస్‌పి ఎంపి కున్వార్ దనిష్ అలీపై హిందీలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి రమేష్ బిధూరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు గట్టిగా పట్టుబడుతున్నా కేంద్రం స్పందించలేదు. ఎంపి రమేష్ బిధూరికి స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా హెచ్చరింపులతో సరిపెట్టారు. ఇలాంటి ప్రవర్తన పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పీకర్ హెచ్చరించారు. మరోవైపు బిజెపి బిధూరికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్లమెంట్‌లో అభ్యంతరకమైన భాషను ఉపయోగించినందుకు ఎందుకు పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయకూడదో చెప్పాలని ప్రశ్నించింది. షోకాజ్ నోటీసుపై స్పందించేందుకు 15 రోజుల వ్యవధి ఇచ్చింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా గురువారం సాయంత్రం చంద్రయాన్-3పై చర్చ జరిగింది. ఈ చర్చలో రమేష్ బిధూరి మాట్లాడుతున్నప్పుడు బిఎస్‌పి ఎంపి అలీ కొన్ని అభ్యంతరాలు లేవనెత్తారు. దీంతో బిధూరి తీవ్రమైన మత దూషణలకు పాల్పడ్డారు. బిధూరి వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. పార్లమెంట్ నుంచి బిధూరిని సస్పెండ్ చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. బిధూరికి వ్యతిరేకంగా స్పీకర్‌కు దనిష్ అలీ స్వయంగా ఫిర్యాదు చేశారు. స్పీకర్‌కు అందచేసిన లేఖలో బిధూరి తనపై ఉపయోగించిన అభ్యంతరకరమైన పదాలను అలీ లిస్ట్ చేశారు. 'ఇది చాలా దురదృష్టకరం. ఇలాంటి సంఘటన నూతన పార్లమెంటుభవనంలో, స్పీకర్‌గా మీ నాయకత్వంలో జరగడం విచారకరం. ఒక మైనార్టీ సభ్యుడిగా నాకు నిజంగా హృదయ విదారకంగా ఉంది' అని లేఖలో తెలిపారు. అలాగే, బిధూరి వ్యాఖ్యలను లోక్‌సభ ప్రత్యేకాధికారాల కమిటీకి సూచించాలని డిమాండ్ చేశారు. బిజినెస్ రూల్స్ ప్రవర్తనలోని 222, 226, 227 నిబంధనలను గుర్తు చేశారు.స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం విలేకరులతో అలీ మాట్లాడారు. 'మనం ప్రజాస్వామ్యానికి తల్లి అని చెప్పుకుంటాము. అయితే ప్రజాస్వామ్యంలో దేవాలయంగా భావించే పార్లమెంట్‌లో ఒక ఎన్నికైన ఎంపిపై ముల్లా, కత్వా (సున్నీ), ఉగ్రవాదులు వంటి పదాలు ఉపయోగించారు. దీంతో క్షోభించిన నేను నిన్న రాత్రి నుండి నేను నిద్రపోలేకపోయాను' అని తెలిపారు. బిధూరి వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్రంగా విరుచుకుపడుతున్నాయి. బిధూరి మతపరమైన దూషణలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేయడం సరిపోదని, బిధూరిని లోక్‌సభ నుండి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ డిమాండ్ చేశారు. మొహువా మొయిత్రా (టిఎంసి), అసదుద్దీన్ ఒవైసీ (ఎఐఎంఎం) వంటి ప్రతిపక్ష ఎంపిలు కూడా బిధూరిని లోక్‌సభ నుండి సస్పెండ్‌చేయాలని కోరారు.

## కాంగ్రెస్ కు సీఎం పదవి కావాలి మాకు సీట్లు కావాలి

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

న్యూఢిల్లీ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ సీఎం పదవి కావాలనీ, తమకు సీట్లు కావాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీయే ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. శుక్రవారం నాడిక్కడ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయస్థాయిలో సీపీఐ ఇండియా కూటమిలోనే ఉందన్నారు. అదే తరహాలో తెలంగాణలో కూడా అమలు చేయాలని మేం కోరుతున్నట్టు చెప్పారు. కాంగ్రెస్ తో సీపీఐ, సీపీఐ(ఎం) కలిసి పోటీ చేయాలని యోచిస్తున్నట్టు స్పష్టం చేశారు. ఈ విషయంపై ఇంకా చర్చలు జరుగుతున్నాయని, ఇంకా ఒక కొలిక్కి రాలేదన్నారు. మహిళ రిజర్వేషన్ల బిల్లుకు సీపీఐ మద్దతు ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ చేస్తే నార్త్, సౌత్‌గా దేశం విడిపోవడం ఖాయమన్నారు. డీలిమిటేషన్ పేరుతో రాష్ట్రాల మధ్య గొడవ పెడుతోందని ఆరోపించారు. 'చందమామ రావే జాబిల్లి రావే' అంటూ చిన్నారికి అన్నం తినిపించినట్టు కేంద్రం మహిళా బిల్లును ప్రవేశపెట్టిందని విమర్శించారు. కేంద్రం తెచ్చిన బిల్లుతో ఇప్పట్లో మహిళ రిజర్వేషన్లు అమలు అయ్యే పరిస్థితి లేదన్నారు. ఎన్నికలను దష్టిలో పెట్టుకొని మహిళల ఓట్ల కోసం ఈ బిల్లు తెచ్చినట్టు ఉందని విమర్శించారు. ఈ బిల్లును తక్షణం అమలు చేయకుండా డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం రాజకీయంలో భాగమే అని విమర్శించారు.

## నగరంలో బెస్ట్ అగ్రోలైఫ్ కార్యాలయం

హైదరాబాద్ : అగ్రోకెమికల్ ఉత్పత్తుల తయారీ సంస్థ బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ హైదరాబాద్‌లో తమ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. కొండాపూర్‌లోని ఏషియన్ సన్‌సిటీలో నూతన ఆఫీసును తెరిచినట్లు తెలిపింది. కంపెనీ దక్షిణాది వ్యాపారానికి హైదరాబాద్ కేంద్రంగా ఉందని పేర్కొంది. దేశంలోని మొత్తం వ్యవసాయ రసాయన వ్యాపారంలో దక్షిణాది 35 శాతం వాటాను కలిగి ఉందని.. తమ వ్యూహాత్మక కార్యక్రమాలలో కొత్త కార్యాలయం కీలక పాత్ర పోషించనుందని ఆ సంస్థ పేర్కొంది.

## ది కర్నాటిక్ క్వెస్ట్ విజేతలను ప్రకటించిన హెచ్‌సిఎల్ కాన్సర్ట్స్

నవతెలంగాణ - హైదరాబాద్

భారతీయ శాస్త్రీయ ప్రదర్శన కళల రంగంలో తదుపరి తరం ప్రతిభను గుర్తించడం, వృద్ధి చేయడం, మరియు మద్దతు ఇచ్చేందుకు అంకితమైన వేదిక హెచ్‌సిఎల్ కాన్సర్ట్స్, చెన్నైకి చెందిన రాపోస్డీ మ్యూజిక్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన 'ది కర్నాటిక్ క్వెస్ట్' మూడవ ఎడిషన్ విజేతలను నేడు ప్రకటించింది. దీనిలో 18 నుంచి 30 ఏళ్ల వయస్సులో ఉన్న, అనూహ్యంగా ప్రతిభావంతులైన కర్నాటక సంగీతకారులను గుర్తించి, వారికి సాధికారత కల్పించేందుకు ప్రత్యేకంగా ఒక రకమైన భారతీయ సంగీత పోటీలను రూపొందించింది. పోటీలో పాల్గొన్న కళాకారులు గాత్రం, వయోలిన్, వీణ - మాండలిన్, ఫ్లూట్ మరియు పెర్కషన్ (మృదంగం / కంజీర / ఘటం / ఇతరాలు) సహా ఐదు విభాగాలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. మూడు నెలల పాటు నిర్వహించిన నాలుగు రౌండ్ల మూల్యాంకనం అనంతరం ది కర్నాటిక్ క్వెస్ట్ విజేతలను ఎంపిక చేశారు. పలు రౌండ్ల అనంతరం 30 మంది ఫైనలిస్టులలో, విద్వాన్ శ్రీతో సహా భారతదేశపు అత్యుత్తమ కర్ణాటక సంగీత విద్వాంసులైన ఏడుగురు ప్రముఖ కళాకారులు సిక్కిల్ గురుచరణ్ (ప్రముఖ యువ కర్ణాటక సంగీత విద్వాంసుడు), విద్వాన్ హెచ్.కె. వెంకట్రామ్ (భారతీయ శాస్త్రీయ సంగీత వయోలిన్ మరియు పరోపకారి), విదుషి జయంతి కుమారేష్ (ప్రసిద్ధ భారతీయ వీణా సంగీత విద్వాంసురాలు), విద్వాన్ శశాంక్ (భారతదేశం నుంచి నిష్ణాతులైన ఫ్లూటిస్ట్) మరియు విద్వాన్ బి.సి.మంజునాథ్ (ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన భారతీయ మృదంగం వాద్యకారుడు)లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి విజేతలకు కిరీటాలను ప్రదానం చేశారు. విజేతలు ప్రఖ్యాత హెచ్‌సిఎల్ కాన్సర్ట్స్ ప్లాట్‌ఫారంపై తమ కళను ప్రదర్శించి, ప్రతిభను చాటిచెప్పేందుకు అవకాశం దక్కించుకుంటారు.

## ఎక్స్‌పోలో హట్టి కాఫీ, సిగ్నేచర్ కాఫీ సువాసనను ఆస్వాదించండి!

నవతెలంగాణ - హైదరాబాద్

భారత దేశంలో ఎక్కువ మందికి ఇష్టమైన సాంప్రదాయ హ్యాండ్ మేడ్ దక్షిణ భారత ఫిల్టర్ కాఫీ, హట్టి కాఫీ త్వరలో బెంగళూరులో జరగనున్న వరల్డ్ కాఫీ కాన్ఫ రెన్స్ అండ్ ఎక్స్‌పో 2023 లో తన సత్తా చాటడానికి పూర్తిగా సిద్ధమైంది. గత 14 ఏళ్లలో భారతదేశంలోని 9 నగరాల్లో 150కి పైగా అవుట్లెట్లకు పెరిగిన బ్రాండ్, కొత్త మార్కెట్లలో విస్తరణ లక్ష్యంగా కొత్త భాగస్వామ్యా లను ఇక్కడ ఏర్పరుచుకోనుంది. తమ బ్రాండ్ భాగ స్వామ్యం గురించి వ్యవస్థాపక డైరెక్టర్ అండ్ సీఈఓ యూఎస్ మహేందర్ మాట్లాడుతూ... తాము వరల్డ్ కాఫీ కాన్ఫరెన్స్ అండ్ ఎక్స్‌పో 2023లో భాగమైనందుకు సంతోషిస్తున్నామన్నారు. హ్యాండ్ క్రాఫ్ట్ చేసిన ఫిల్టర్ కాఫీ చక్కదనాన్ని తమతో తీసుకువస్తామన్నారు. ఈ కాన్ఫరెన్స్లో హట్టి కాపి భారతీయ కాఫీ నిజమైన రుచులను ప్రదర్శించనుందని అన్నారు. ప్రపంచ కాఫీ కాన్ఫరెన్స్ అండ్ ఎక్స్‌పో 2023 ఎడిషన్, సెప్టెంబరు 25 నుండి 28 వరకు బెంగళూరులో జరగనుందన్నారు. డబ్ల్యూసీసీ 2023లో బీ2బీ ఎగ్జిబిషన్లు, స్కిల్-బిల్డింగ్ వర్క్షాప్లు, గ్లోబల్ సీఈఓ కాన్ క్లేవ్, నెట్వర్కింగ్ ఈవెంట్లను కలిగి ఉంటుందన్నారు. సర్క్యులర్ ఎకానమీ అండ్ రీజెనరేటివ్ అగ్రికల్చర్ ద్వారా సుస్థిరత నేపథ్యంతో ఇది జరుగనుందన్నారు. వరల్డ్ కాఫీ కాన్ఫరెన్స్ అండ్ 20238 80 కంటే ఎక్కువ దేశాల నుండి 2000 మంది ప్రతినిధులు హాజరు కానున్నారన్నారు. ఇందులో కాఫీ స్టార్టప్ లప్రతినిధులు, యజమానులు, కాఫీ రోస్టర్లు, ప్రత్యేక కాఫీ పెంపకందారులు, చిన్నరైతులు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారన్నారు.

# భారత వృద్ధి 6.5 శాతమే..!

## 2023-24లో ఆర్థిక శాఖ అంచనా

### గతేడాదితో పోల్చితే పతనం



న్యూఢిల్లీ : భారత వృద్ధి రేటు భళా అని.. దేశం దూసుకుపోతోందని పదే పదే చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వ వర్గాల వ్యాఖ్యలకు భిన్నంగా ఆర్థిక గణంకాలు చోటు చేసుకుంటున్నాయి. ఏడాదికేడాదికి జిడిపి పతనమవుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి 6.5 శాతానికి పరిమితమై.. వృద్ధి మరింత పడిపోయే అవకాశముందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజా రిపోర్ట్ స్పష్టం చేస్తోంది. ఈ ఏడాది వర్షాభావంతో ఖరీఫ్, రబీ కాలంలో పంటల దిగుబడుల్లో తగ్గుదల ఉండొచ్చని.. చమురు ధరల పెరుగుదల వృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆర్థిక శాఖ తన సమీక్షాలో పేర్కొంది.

ఇంతక్రితం 2022-23లో స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) 7.2 శాతంగా నమోదయ్యింది. 2021-22లో 9.1 శాతం వృద్ధి చోటు చేసుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో తయారీ రంగం ఉత్పత్తుల విలువ పెరుగుదల 1.3 శాతానికి పరిమితమయ్యింది. ఇంతక్రితం ఏడాది ఈ రంగం ఏకంగా 11.1 శాతం వృద్ధిని కనబర్చింది. ప్రజల కొనుగోలు శక్తికి కొలమానం అయినా తయారీ రంగం పేలవ ప్రదర్శన కనబర్చడం ఆర్థిక వ్యవస్థలోని బలహీనతలకు నిదర్శనం. ఈ ఏడాది కూడా తయారీ రంగం బలహీనంగా చోటు చేసుకునే అవకాశాలున్నాయి.

"ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రయివేటు రంగ పెట్టుబడుల్లో తగ్గుదల చోటు చేసుకోవచ్చు. బ్యాంక్‌ల రుణాల జారీ, నిర్మాణ రంగంలో పెద్ద పురోగతి ఉండకపోవచ్చు. వర్షాభావం వల్ల పలు ఉత్పత్తుల ధరలు పెరిగి.. ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోశాయి. అంతర్జాతీయ ప్రతికూల అంశాలతో స్టాక్ మార్కెట్లు దిద్దుబాటుకు గురైయ్యే అవకాశాలున్నాయి. బ్యాంకింగ్ రంగంలో మాత్రం మొండి బాకీలు తగ్గి.. లాభాదాయకతలో మెరుగుదలను ప్రదర్శిస్తున్నాయి." అని ఆర్థిక శాఖ రిపోర్ట్‌లో పేర్కొంది. దేశంలో భారీగా పెరిగిన ధరలు ప్రజల ఆదాయాలు, పొదుపును దెబ్బతీస్తున్నాయి. ఇది తయారీ, ఇతర రంగాల డిమాండ్‌ను ప్రభావితం చేస్తున్నాయి. దేశం పురోగమించాలంటే పెట్టుబడులు కీలకం. కానీ.. ప్రజల వద్ద ఆదాయలు తగ్గడంతో వస్తువులకు డిమాండ్ పడిపోవడం.. ఆ ప్రభావం పారిశ్రామిక రంగంపై పడటంతో పెట్టుబడులు మందగిస్తున్నాయి. దీంతో వృద్ధి రేటు తగ్గుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## మూలధన వ్యయ కేటాయింపుల్లో

# గుజరాత్ విఫలం : కాగ్ నివేదిక

అహ్మదాబాద్ : ప్రధాని మోడీ స్వంత రాష్ట్రం గుజరాత్‌లో అక్కడి బీజేపీ ప్రభుత్వం మూలధన వ్యయ కేటాయింపుల్లో విఫలమైందని కాగ్ పేర్కొన్నది. 2017 నుంచి 2022 మధ్య ఐదేండ్ల కాలంలో ఏ సంవత్సరంలోనూ మూలధన వ్యయం(క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్) కోసం బడ్జెట్ కేటాయింపులను పూర్తి చేయలేకపోయిందని తన ఫైనాన్స్ ఆడిట్ నివేదికలో వివరించింది. మూలధన వ్యయం అనేది భౌతిక, ఆర్థిక ఆస్తులలో దీర్ఘకాలిక పెట్టుబడుల కోసం నియమించబడిన ప్రభుత్వ వ్యయాల భాగాన్ని సూచిస్తుంది. ఈ ఖర్చులు రోజువారీ కార్యాచరణ ఖర్చుల కోసం ఉపయోగించబడకుండా, కాలక్రమేణా ప్రయోజనాలను అందించే ఆస్తులను సృష్టించడానికి లేదా మెరుగుపరచడానికి ఉద్దేశించబడతాయి. ఈ వ్యయంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆస్తుల కల్పన, సామాజిక రంగ ప్రాజెక్టులు ఉన్నాయి. గాంధీనగర్‌లోని పీడీఈయూ యూనివర్శిటీలో ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ హిమానీ బాక్సీ మాట్లాడుతూ.. "మూలధన వ్యయం తగ్గించబడినా లేదా ఉపయోగించకపోయినా, అది ఆస్తిని ఉత్పత్తి చేయదు. దీని కారణంగా ఉపాధి కల్పన కూడా తగ్గుతుంది. ప్రజలు ఉద్యోగాలు పొందకపోతే, వారు ఎలా ఖర్చు చేస్తారు?" అని అన్నారు. కాగ్ స్టేట్ ఫైనాన్స్ ఆడిట్ నివేదిక ప్రకారం.. గుజరాత్ మూలధన వ్యయం 2017-18లో రూ. 26,313 కోట్ల నుంచి 2021-22 నాటికి రూ. 28,185 కోట్లకు పెరిగింది.

## మావోయిస్టుల సంస్మరణ దినోత్సవాలతో

# పోలీసు శాఖ అప్రమత్తం

### రాష్ట్ర సరిహద్దుల్లో పెరిగిన కూంబింగ్ ఆపరేషన్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

మావోయిస్టుల సంస్మరణ దినోత్సవాల నేపథ్యంలో ఉత్తర తెలంగాణలో పోలీసు యంత్రాగాన్ని ఉన్నతాధికారులు అప్రమత్తం చేశారు. వారంపాటు సాగే మావోయిస్టు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా మిలిటెంట్లు ఏదేనీ విధ్వంసానికి పాల్పడవచ్చని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. దీంతో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలకు ఆనుకొని ఉన్న రాష్ట్రానికి చెందిన సరిహద్దు ప్రాంతాల్లో సాయుధ పోలీసు బలగాలతో కూంబింగ్ ఆపరేషన్‌ను అధికారులు విస్తృతం చేశారు. ముఖ్యంగా, గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న ప్రాంతాల్లో గ్రేహౌండ్స్ బలగాలు గాలింపు చర్యలు చేపట్టటంతో పాటు అనుమానిత తండాలపై కన్నేసి ఉంచారు.

ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణలోని నక్సల్స్ ప్రభావిత జిల్లాల ఎస్పీలతో పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ తమ ఉనికిని చాటుకోవటానికి మావోయిస్టులు ఏదేనీ సంచలనాత్మక చర్యకు పాల్పడే ప్రమాదమున్నదని కూడా ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభావిత జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలనీ, అలాగే మారుమూల ప్రాంతాలకు ఈ వారం పాటు రాజకీయ ప్రముఖులు మొదలుకొని వీఐపీలు ఎవరూ వెళ్లరాదని కూడా హెచ్చరికలు చేసినట్టు తెలిసింది.

# ఫ్రెంచ్ దురాక్రమణ ప్రమాదం

## సహేల్ ప్రాంత దేశాల కూటమి ఒప్పందం




సహేల్ : పశ్చిమ ఆఫ్రికాలో నిజర్, మాలి, బర్కీనా ఫాసో ఈ నెల 16న సహేల్ ప్రాంత దేశాల కూటమి (ఏఇఎస్) ఒక రక్షణ ఒప్పందాన్ని చేసుకున్నాయి. ఈ మూడు దేశాల అధినేతలైన మాలి అధ్యక్షుడు అస్సిమి గోయిత్రా, బర్కీనా ఫాసో అధ్యక్షుడు ఇబ్రాయిమ్ ట్రావోర్, నిజర్ అధ్యక్షుడు మాలి రాజధాని బమాకోలో సమావేశమై ఈ రక్షణ ఒప్పందంపైన సంతకాలు చేశారు. ఈ రక్షణ ఒప్పందం సమిష్టి భద్రత కోసం, ప్రజల అవసరాల కోసం పరస్పర సహాయ, సహకారాలను ఇచ్చిపుచ్చుకోవాటానికి కావలసిన నిర్మాణాలను రూపొందిస్తుంది. ఈ ఒప్పందంలో భాగస్వాములైన దేశాల్లో ఏ దేశంపైన దాడి జరిగినా... అది అన్ని దేశాలపై జరిగిన దాడిగా పరిగణించటం జరుగుతుంది. ఫ్రాన్స్ మద్దతుగల పొరుగునవున్న పశ్చిమ ఆఫ్రికా ఎకనమిక్ కమ్యునిటీ(ఇకోవాస్) దేశాలతో ఈ ఏఈఎస్ దేశాలకు ప్రమాదం పొంచివున్నదనే భయంతో ఈ దేశాలు ఇటువంటి ఒప్పందాన్ని చేసుకోవలసి వచ్చింది. ఈ మూడు దేశాలు ఫ్రెంచ్ వలస దేశాలుగా ఉండేవి. మాలీలో ఒక దశాబ్దంపాటు ఫ్రెంచ్ చేసిన యుద్ధానికి వ్యతిరేకంగా జరిగిన నిరసన ప్రదర్శనలలో రక్తపాతం జరిగింది. ఇకోవాస్ దేశాలైన నైజీరియా, ఐవొరీ కోస్ట్, ఘనా, టోగోల సైనిక జోక్యానికి తన మద్దతు ఉంటుందని ఫ్రాన్స్ ప్రకటించింది. ఉక్రెయిన్ లో జరుగుతున్న నాటో-రష్యా యుద్ధం ఆఫ్రికాకు విస్తరించే ప్రమాదం ఉందని ఏఇఎస్ ఒప్పందం పేర్కొంది. ఫ్రాన్స్ తో సంబంధాలు తెగిపోయిన తరువాత ఏఈఎస్ దేశాలు రష్యాతోను, రష్య దన్నుతో ఏర్పడిన వాగ్నర్ సైనిక గ్రూపుతోను సైనిక సంబంధాలను పెట్టుకోవటానికి ఆసక్తి చూపాయి. ఏఈఎస్- ఇకోవాస్ దేశాల మధ్య యుద్ధం సంభవించటానికి అంతర్జాతీయంగా ఫ్రెంచ్ భాగమైన నాటో కూటమికి, రష్యాకు మధ్య ఉక్రెయిన్ లో జరుగుతున్న యుద్ధం కారణమయ్యే అవకాశం ఉంది. నిజర్‌లో సైనిక తిరుగుబాటు జులై 26న జరిగింది. అప్పటిదాకావున్న ఫ్రెంచ్ అనుకూల ప్రభుత్వాన్ని కూలదోసి నిజర్ లో సైనిక ప్రభుత్వం ఏర్పడింది. నూతనంగా అధికారంలోకి వచ్చిన సైనిక ప్రభుత్వం ఆగస్టు కల్లా ఫ్రెంచ్ సైన్యాన్ని, ఫ్రెంచ్ రాయభారిని దేశం విడిచిపోవాలని ఆదేశించింది. ఇందుకు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మక్రాన్ తన నయావలసవాద దురహంకారంతో తిరస్కరించటమే కాకుండా నిజర్ ప్రభుత్వాన్ని గుర్తించటానికి కూడా నిరాకరించాడు. నిజర్ లో ఫ్రెంచ్, నాటో సైన్యాలు తిష్టవేయటానికి వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. ఇందుకు ప్రతిస్పందనగా ఫ్రాన్స్ నిజర్, బర్కీనా పాసో, మాలీ దేశాల సైనిక పాలకులను పదవీచ్యుతులను చేయటానికి పశ్చిమ ఆఫ్రికాలోని బెనిన్, ఐవొరీ కోస్ట్, సెనెగల్ దేశాలకు సైన్యాన్ని, సైనిక సామాగ్రిని పంపిందని నిజర్ మిలిటరీ పాలకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే ఏఈఎస్ దేశాలు సైనిక ఒప్పందాన్ని చేసుకున్నాయి.

## వసంతకాల ప్రతిదాడి విఫలమైన నేపథ్యంలో

# అమెరికాలో ఉక్రెయిన్ అధ్యక్షుడి చర్చలు



ఉక్రెయిన్ : ఉక్రెయిన్ తన "వసంతకాల ప్రతిదాడి" ఘోరంగా విఫలమైన నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తోను, రక్షణ మంత్రిత్వ శాఖ(పెంటగాన్) తోను, అమెరికా సెనేట్, హౌస్ సభ్యులతోను గంటల తరబడి చర్చలు జరిపారు. పశ్చిమ దేశాల మీడియా ఎంతగా గొప్పలు చెప్పినప్పటికీ ఉక్రెయిన్ ప్రతిదాడి రష్యా రక్షణ వలయాలను ఛేదించటంలో ఘోరంగా విఫలమైంది. గత నెలలో ఉక్రెయిన్ రక్షణ మంత్రిత్వ శాఖలో ప్రధానమైన వ్యక్తులందరినీ అమెరికా జోక్యంతో మార్చివేశారు. ఉక్రెయిన్ కు మరోసారి అమెరికా పెద్ద ఎత్తున అబ్రాం యుద్ధ ట్యాంకులతోసహా అత్యంత అధునాతన ఆయుధాలను అందించబోతోందని బైడెన్ స్వయంగా ప్రకటించారు.అయితే వాస్తవ పరిస్థితి వేరుగా ఉందని ప్రముఖ జర్నలిస్టు సెమోర్ హెర్ష్ అన్నాడు. ఒకవేళ ఉక్రెయిన్ సైన్యాన్నిగనుక రష్యాపైన దాడిని కొనసాగించమని ఆదేశిస్తే సైన్యం తిరుగుబాటు చేసేందుకు అవకాశం ఉందనే అంచనా అమెరికాకు ఉన్నట్టు తనతో ఒక సీనియర్ అమెరికన్ అధికారి అన్నట్టు ఆయన చెప్పాడు. ఎందుకంటే ఉక్రెయిన్ సైనికులు మరణించటానికి ఏమాత్రం సిద్ధంగా లేరని ఆయన అన్నాడు. ప్రస్తుతం ఉక్రెయిన్ చేస్తున్న దాడిలో వేలాది ఉక్రెయిన్ సైనికులు చనిపోయారు. ఇప్పటివరకు చనిపోయిన ఉక్రెయిన్ సైనికుల సంఖ్య 100ల వేలుంది. ఒక అంచనా ప్రకారం ఈ సంఖ్య రెండు లక్షలకు మించివుంది.

ఉక్రెయిన్ యుద్ధంలో ఓడిపోతే అది 2024ఎన్నికల్లో తన విజయాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని బైడెన్ భయపడుతున్నాడు. అందుకే రష్యాతో ప్రత్యక్షంగా తలపడటం ద్వారా యుద్ధాన్ని ముగించే పరిస్థితిలేకుండా చేసే వ్యూహాన్ని బైడెన్ అమలుచేసేలా ఉన్నాడు.

## మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్‌పై బీసీల దాడి

- ఢిల్లీలో ఘటన

న్యూఢిల్లీ : ఢిల్లీ తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌పై బీసీ సంఘాల కార్యకర్తలు దాడి చేశారు. ఢిల్లీలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. పలువురు ఆయనను తోసేసి కొట్టేందుకు యత్నించారు. కాంగ్రెస్‌నేత మధుయాష్కీని విమర్శిస్తున్నందుకు టార్గెట్‌గా ఈ దాడి చేసినట్టు తెలిసింది. కాగా, దాడి అనంతరం గోనె ప్రకాష్ కాంగ్రెస్ నేత మధుయాష్కీపై పలు ఆరోపణలు చేశారు. మధుయాష్కీ మోసగాడని, ఆయన కుటుంబం తప్పుడు ధ్రువపత్రాలతో విదేశాల్లో ఉంటున్నారని ఆరోపించారు. న్యూయార్క్‌లో ఒక ఆటార్నీని మోసం చేసినందుకు న్యూయార్క్ కోర్టు లాయర్‌గా యాష్కీని నిషేధించిందన్నారు. మధు యాష్కీ అమెరికాలో అంట్లు తోమారేమో అని, దొంగ సర్టిఫికెట్లతో డిగ్రీలు సంపాదించారన్నారు. కాకతీ య, గుల్బర్గా వర్శిటీల నుంచి ఆర్టీఐతో తాను సమా చారం సేకరించినట్లు చెప్పారు. గతంలోనూ యాష్కీ తనపై దాడి చేయించారనీ, చావుకు కూడా భయపడనని అన్నారు. మధుయాష్కీపై హైకోర్టులో పోరాడుతున్నట్టు చెప్పారు.

## కొత్త పార్లమెంట్‌కు సిగ్నిఫై లైటింగ్ సొల్యూషన్స్

న్యూఢిల్లీ : ప్రముఖ లైటింగ్ ఉత్పత్తుల కంపెనీ సిగ్నిఫై కొత్త పార్లమెంట్‌కు పలు లైటింగ్ సొల్యూషన్స్ అందించినట్లు తెలిపింది. టాటా ప్రాజెక్ట్స్‌తో కలిసి ఈపీసీ ప్రాతిపదికన ప్రధాన కాంట్రాక్టర్లుగా వ్యవహరించినట్లు పేర్కొంది. కొత్త భవనానికి 1200 కన్నా ఎక్కువ ఫిలిప్స్ లూమినైర్‌లను ఉపయోగించినట్లు తెలిపింది. మముత్ త్రిభుజాకార భవనంలోని అశోక్ స్తంభం, బాహ్య, అంతర్గత ముఖభాగాలు వంటి అనేక ప్రముఖ విభాగాలను ప్రకాశవంతం చేసినట్లు పేర్కొంది. లోక్‌సభ, రాజ్యసభల ప్రధాన ఫంక్షనల్ ఇంటీరియర్ లైటింగ్‌ను కూడా తామే చేపట్టామని సిగ్నిఫై దక్షిణాసియా సీఈఓ సుమిత్ జోషి తెలిపారు.

## లక్స్ ఇండస్ట్రీస్ రూ.200 కోట్ల పన్ను ఎగవేత..!

### 3 శాతం పడిపోయిన షేర్ విలువ

కోల్‌కత్తా : లోదుస్తుల కంపెనీ లక్స్ ఇండస్ట్రీస్ రూ.200 కోట్ల పన్ను ఎగవేసినట్లు ఆదాయపు పన్ను శాఖ ఆరోపించింది. ఆ సంస్థ కోల్‌కత్తా కార్యాలయం సహా సంబంధిత ఇతర నగరాల్లోని స్థలాల్లోనూ ఐటి అధికారులు తనిఖీలు చేశారు. ఈ వార్తలు బయటికి రావడంతో ఆ కంపెనీ షేర్ 3.19 శాతం పతనమై రూ.1,470.9కి పడిపోయింది. విచారణలో అధికారులకు సహకరిస్తామని లక్స్ ఇండస్ట్రీస్ తెలిపింది.

## కెనడాలో మహీంద్రా అనుబంధ సంస్థ మూత

న్యూఢిల్లీ : కెనడాలోని మహీంద్రా అండ్ మహీంద్రా అనుబంధ సంస్థ రెస్సన్ ఏరోస్పేస్ కార్పొరేషన్ కార్యకలాపాలను స్వచ్ఛందంగా రద్దు చేసుకుంది. తమ సంస్థను మూసివేస్తున్నట్లు ఆ సంస్థ కెనడా కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకోగా.. సెప్టెంబర్ 20న ఆమోదం లభించింది. ఈ విషయాన్ని ఎంఅండ్ఎం గురువారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ప్రకటించింది. దీంతో శుక్రవారం ఎంఅండ్ఎం షేర్లు 3 శాతం పతనమై రూ.1583.80 వద్ద ముగిసింది. సంస్థ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.7200 కోట్లు ఆవిరయ్యింది. ఎంఅండ్ఎంకు రెస్సన్‌లో 11.18 శాతం వాటాలున్నాయి. మూసివేతకు గల కారణాలను మాత్రం ఎంఅండ్ఎం వెల్లడించకపోవడం గమనార్హం.

## రేణిగుంటలో ఆటోమోటివ్ సర్వీసు సెంటర్ ఏర్పాటు

తిరుపతి : ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ సంస్థ రేణిగుంటలో తన అత్యాధునిక సర్వీసు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించినట్లు తెలిపింది. అశోక్ లేలాండ్ సంస్థకు సంబంధించిన అతి పెద్ద డీలర్లలో ఆటోమోటివ్ ఒకటి. ఈ ప్రాంతంలోని వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడంలో తన నిబద్ధతను కొనసాగించనున్నట్లు ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చరర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వి తెలిపారు. ఈ ప్రాంతంలో అతిపెద్ద వాణిజ్య వాహనాల వర్క్ షాప్ తమదేనని పేర్కొన్నారు. దీంతో 104 సర్వీసు టచ్ పాయింట్లకు నెట్‌వర్క్‌ను విస్తరించినట్లయ్యిందన్నారు.

## న్యూజిలాండ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2023-24 కోసం దరఖాస్తులు

నవతెలంగాణ - హైదరాబాద్

ఎడ్యుకేషన్ న్యూజిలాండ్ మనాపౌ కి టీ అవో ఇప్పుడు న్యూజిలాండ్ ఎక్సలెన్స్ అవార్డులు2023- 24 కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన, ప్రత్యేకమైన స్కాలర్‌షిప్ పథకం విద్యార్థులకు ప్రపంచ స్థాయి న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలలో చదువుకునేందుకు, దేశం సమగ్ర, బహుళ సాంస్కృతిక సమాజాన్ని ఆస్వాదించేందుకు అవకాశాన్ని అందిస్తుంది. ఈసందర్భంగా ఎడ్యుకేషన్ న్యూజిలాండ్ ఆసియా విభాగం ప్రాంతీయ డైరెక్టర్ బెన్ బర్రోస్ మాట్లాడుతూ... న్యూజిలాండ్ ఎక్సలెన్స్ అవార్డులను 2016లో ప్రారంభించినప్పటి నుంచి, వీటిని 200 మంది భారతీయ విద్యార్థులకు తమ ఎనిమిది విశ్వవిద్యాలయాల్లో ఒకదానిలో ప్రపంచ స్థాయి విద్య ద్వారా, ప్రపంచ పౌరసత్వ ప్రయాణంలో కొనసాగేందుకు మద్దతుని చ్చాయని వివరించారు. ఈ అవార్డు గ్రహీతలు తమ క్యాంపస్లలో ఎడ్యుకేషన్ ఎకోసిస్టమన్ను సుసంపన్నం చేసేందుకు అందించిన సహకారం అమూల్యమైనదన్నారు. భారతదేశం పట్ల తమ నిబద్ధతను, పరస్పర ప్రయోజనాల కోసం మరిన్ని ప్రాజెక్టులు, కార్యక్రమాలను రూపొందించేందుకు న్యూజిలాండ్ -భారతదేశ విద్యా సంబంధాన్ని విస్తరించే తమ ప్రణాళికలను కూడా సూచిస్తుందని బర్రోస్ వివరించారు.

## ట్రూకాలర్ రీబ్రాండింగ్

బెంగళూరు : ప్రముఖ ఫోన్ నెంబర్ల గుర్తింపు యాప్ ట్రూకాలర్ కార్పొరేట్ రీబ్రాండింగ్‌లో భాగంగా కొత్త లోగోను ఆవిష్కరించినట్లు తెలిపింది. శక్తి, ఉత్సాహం దీని ప్రధాన ఉద్దేశ్యమని ఆ సంస్థ వ్యవస్థాపకులు, సిఇఒ అలాన్ మామెడి తెలిపారు."మా కొత్త బ్రాండ్ గుర్తింపు, లోగోను ఆవిష్కరించుటకు మాకెంతో సంతోషంగా ఉంది. ప్రతిరోజు నిరంతరంగా అభివృద్ధిని మెరుగుపరచడంపై దృష్టి కేంద్రీకరిస్తున్నాము." అని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 35.6 కోట్ల మంది ట్రూకాలర్‌ను వాడుతున్నట్లు ఆ సంస్థ పేర్కొంది.

## మాదాపూర్‌లో కాపిటాలాండ్ కార్యకలాపాలు ప్రారంభం

హైదరాబాద్ : కాపిటాలాండ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ (సిఎల్ఐ) మాదాపూర్‌లో కొత్తగా రీడెవలప్ చేసిన ఇంటర్నేషనల్ టెక్ పార్క్‌లో తొలి దశ కార్యకలాపాలు ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ పార్క్‌లోని 'బ్లాక్ ఎను పూర్తిగా లీజుకు తీసుకున్నట్లు తెలిపింది. వచ్చే 7-10 ఏళ్లలో ఐటిపిహెచ్‌ను పూర్తిగా రీడెవలప్‌మెంట్ చేయనున్నట్లు పేర్కొంది. ఈ భవనం పూర్తిగా అందుబాటులోకి వస్తే 49 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన కార్యాలయంలో దాదాపు 50వేల ఐటి నిపుణులు పని చేయడానికి వీలుంటుందని తెలిపింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐటి మంత్రి కెటిఆర్, సిఎల్ఐ సీనియర్ మేనేజ్‌మెంట్ మనోహర్ ఖైతాని, సంజీవ్ దాస్‌గుప్తా పాల్గొన్నారు.

## కూపర్ సర్జికల్‌తో ఫెర్టి9 భాగస్వామ్యం

హైదరాబాద్ : సంతానోత్పత్తి సంరక్షణను మెరుగుపర్చడానికి కూపర్ సర్జికల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఫెర్టీ9 వెల్లడించింది. గర్భధారణ విజయాల రేటును పెంచడానికి ఈ భాగస్వామ్యం దోహదం చేయనుందని పేర్కొంది. చికిత్స పరంగా అత్యున్నత ప్రమాణాలను అనుసరించే లక్ష్యంతో జట్టుకట్టినట్లు పేర్కొంది. తెలుగు రాష్ట్రాల్లో ఫెర్టి9కు ఏడు సెంటర్లు ఉన్నట్లు వెల్లడించింది. సంతానోత్పత్తి చికిత్స విధానంలో విప్లవాత్మక మార్పులకు కూపర్‌సర్జికల్ భాగస్వామ్యం మద్దతును అందించనుందని తెలిపింది.

## నాలుగు నెలల కనిష్టానికి విదేశీ మారకం నిల్వలు




ముంబయి : వరుసగా రెండో వారంలోనూ భారత విదేశీ మారకం నిల్వలు పడిపోయాయి. సెప్టెంబర్15తో ముగిసిన వారంలో 860 మిలియన్ డాలర్లు కరిగిపోయి 593.037 బిలియన్లుగా నమోదయ్యాయయని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. ఇంతక్రితం వారంలో ఏకంగా 4.99 బిలియన్ డాలర్లు క్షీణించాయి. రూపాయి క్షీణతను అడ్డుకునేందుకు డాలర్లను విక్రయించడంతో నిల్వలు తగ్గాయని ఫారెక్స్ నిపుణులు అంచనా వేస్తున్నారు. 2021 అక్టోబర్‌లో భారత విదేశీ మారకం నిల్వలు 645 బిలియన్ డాలర్లకు చేరి ఆల్టైం గరిష్ట స్థాయిని నమోదు చేశాయి.